# హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణ పనుల భూ సేకరణకు 6.96 కోట్లు మంజూరు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ - తిప్పాపూర్ వద్ద హై లెవల్ బ్రిడ్జీ భూ సేకరణ నిమిత్తం ప్రభుత్వం 6 కోట్ల 96 లక్షల నిధులను మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2015 లో ప్రారంభమైన వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణ పనులు భూ



సేకరణ నిధులు కేటాయించకపోవడంతో గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళగా భూ సేకరణ నిమిత్తం 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు జిల్లా కలెక్టర్ పిడి ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఈ హై లెవల్ బ్రిడ్జీ పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ తెలిపారు.

# ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలి

**- అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్**

పాలకుర్తి, ప్రభాత వార్త:



ధరణి అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా చూడాలని అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి తహశీల్ధార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం తహశీల్ధార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సూచనలు చేశారు. పాలకుర్తి మండలంలో మీ సేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికేట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కిషన్ కు ఏఎస్ఐ గా పదోన్నతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న 1989 వ బ్యాచ్ హనుమండ్ల కిషన్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. శనివారం ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన అనుమాండ్ల కిషన్ కు రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ చేతుల మీదుగా ఏఎస్ఐ పదోన్నతి చిహ్నంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కిషన్ మాట్లాడుతూ.... పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరిగిందని, హెడ్ కానిస్టేబుల్ గా ప్రజలకు అనేక సేవలు, అనేక కేసులను చేధించడం వల్లనే నాకు ఈ అవకాశం వచ్చిందని, ఎస్ఐ జి. అశోక్ రెడ్డికి, నాతోటి సహచరులకు, పోలీస్ డిపార్ట్మెంట్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కిషన్ కు పోలీస్ సిబ్బంది, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు డైరీల పంపిణి

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని అర్పణపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ డైరీలను పంపిణి చేసాడు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 70 మంది విద్యార్థులకు రూ.5 వేల విలువైన ఈ పాఠశాల డైరీలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగలిగే అంత్యంత శక్తివంతమైనది విద్య అని, విద్యార్థులు తమ బంగారు భవిత కొరకు కష్టపడి చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, చైర్మన్ హసీనా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## దహన సంస్కారాలకు ఆర్థికసాయం

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పత్రి నరసయ్య శనివారం మృతి చెందగా పలువురు గ్రామస్తులు ఆయన అంత్యక్రియల కొరకు తమ వంతు సాయమందించారు. నరసయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల ఖర్చుల కింద రూ.10 వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, కట్ట విష్ణు, భాస్కర్, దర్గయ్య, రాఘవరెడ్డి, సూర్యనారయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా వెంకన్న

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

సిపిఎం పార్టీ మండలశాఖ ప్రధాన కార్యదర్శిగా గొడిశాల వెంకన్న నియామకమయ్యారు. కేసముద్రంలో నిర్వహించిన సిపిఎం పార్టీ 6వ మండల మహాసభల సందర్భంగా మం డల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం 14 మందితో ఈ కమిటీని ఏర్పాటు చేసారు. కమిటీ సభ్యులుగా మార్తినేని పాపారావు, బ ొబ్బల యాకుబ్‌రెడ్డి, మొడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, తాడబోయిన శ్రీశైలం, కావటి నరసయ్య, చాగంటి కిషన్, జాటోతు వెంకన్న, నీరుటి జలంధర్, చందా వెంకన్న, అల్లుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతిలను ఎన్నుకున్నారు.

## ఎన్‌వైకే-మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త- సుబేదారి:



మాదక ద్రవ్యాల దుర్వినియోగంలోని సమాజం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి చర్య, సహకారాన్ని బలోపేతం చేసే కార్యక్రమంని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లాలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆధ్వర్యంలో డీఎస్పీ నార్కోటిక్స్ కే.సైదులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, రవీందర్, డీఎంహెచ్‌వో కే.లలితదేవి, సైక్యాట్రిస్ట్ డా.ప్రహసిత్, ప్రాజెక్టు అధికారి డా.అహ్మద్, ఎన్జీవో హెల్పింగ్ హ్యాండ్స్ రాము, కలశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఎన్ఎస్ఎసపీవో డా.వినోధ్‌రావు, కార్యక్రమంలో పాల్గొని మొదటగా వివేకనందుని ఫోటోకి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువతకి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్‌తో యువతికి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత విద్యార్థుల జీవితంలో ఎలాంటి అనర్థాలు జరుగుతాయో నార్కోటిక్స్ డీఎస్పీ అధికారి వివరించడం జరిగింది. అదేవిధంగా తమ చుట్టు పక్కల ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1933కి తెల్పల్సిందిగా యువతని, అధికారులను కోరారు.

## కొనసాగుతున్న బోనస్ చర్చలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

కేశోరాం సిమెంట్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ చర్చలు కొనసాగుతున్నాయి. గుర్తింపు సంఘం నాయకత్వం పలు దఫాలు బసంత్ నగర్ లో ఉన్నటువంటి కంపెనీ ఉన్నతాధికారులతో గత కొద్దిరోజుల నుండి చర్చలు జరుపుతున్నారు. యాజమాన్యం మారిన నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యత ఏర్పడింది. కార్మికులకు మెరుగైనా విధంగా బోనస్ సాధించేందుకు మనోహార్ రెడ్డి నాయకత్వంలో యూనియన్ క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది. ఇందులో భాగంగానే శనివారం అధ్యక్షులు మనోహార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, ముఖ్య సలహదారు పరిషవేణి శ్రీనివాస్ తదితర యూనియన్ కార్యవర్గం హైదరాబాద్ కు వెళ్ళి చర్చలను మరింత ముందుకు తీసుకెళ్ళింది. ఈ పరంపరంలో భాగంగా యూనియన్ నాయకులు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ను కలిశారు. కార్మికులకు గతంలో ఇస్తున్న బోనస్ విధానాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళిన్నట్లు సమాచారం. కార్మికులకు ఒక ఫలప్రదమైన విధంగా బోనస్ ఉండేలా యూనియన్ నాయకులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒకటి రెండు రోజుల్లో తుది దశకు వచ్చే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

## కేజిబివి, అంగన్‌వాడీ లను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం రాష్ట్ర మహిళా కమీషనర్ మెంబర్స్ కటారి రేవతి, ఎస్. లక్ష్మిలు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాల గురించి కిచెన్ రూమ్ ను సందర్శించి భోజన వసతులు ఎలా ఉన్నాయి, వారికి పోషక ఆహారం, అలాగే వారు ఎలా చదువుతున్నారు... పాఠశాల పర్యావరణం విద్యార్థులను దృష్టిలో ఉంచుకోని మహిళా శక్తి ఉన్నత స్ధాయికి ఎదగాలంటే కష్టపడి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం ఓదెల తారకరామ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు అన్న ప్రసాదాలను చేయించి అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. అలాగే చిన్న పిల్లలు ఆడే ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారం తీసుకునేలా చూడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ మెంబర్స్ కటారి రేవతి రావు, ఎస్. లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఎస్ఓ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ లు పిట్టల ఉమా, స్వరూప, ఉపాధ్యాయురాలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుచేయించుకోవాలి

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో టిఎస్‌యుటిఎఫ్ యూనియన్‌కు చెందిన ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తప్పకుండా చేయించుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ కోరారు. ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఓటరు నమోదుకు షెడ్యూలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నవంబర్ 6 వరకు కొనసాగుతుందని, అదే నెల 23న ముసాయిదా ప్రకటన తర్వాత అభ్యంతరాల సేకరణ జరిపి డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేస్తారన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మెదిటి వారంలో జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల యుటిఎఫ్ కార్యకర్తలు తమ భాధ్యతగా ఓటరు నమోదు చేయించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు ఈ ఎమ్మెల్సీ స్ధానం కీలకం కాబోతున్నదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభల్లో గళం వినిపించి ప్రశ్నించే గొంతుకగా ఉండే వారినే ఎమ్మెల్సీగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పిఏసిఎస్ ఛైర్మన్ పరామర్శ

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గూడూరు పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల లింగారెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన పంచాయతి కార్మికుడు పడిగె భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లింగారెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భద్రయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామ శివారులోని వడ్డెరిగూడెం వాసి సంపంగి ఐలయ్య విద్యుద్ఘాతంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా పిఏసిఎస్ ఛైర్మన్ పరామర్శించి మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

# కొనుగోలు కేంద్రాల స్థలాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఈసారి సన్నాలకు మాత్రమే రూ: 500 బోనస్ ధర**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ఈ సీజన్‌లో పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లించి రైతుల సౌకర్యార్థం ఐకేపీ, సింగిల్ విండో, డీసీఎంఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి త్వరలో కొనుగోల్లు మొదలవుతాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే లక్ష్మీ కిరణ్ తెలిపారు. వీరు శనివారం రోజున వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే కేంద్రాల స్థలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని, కనీస మద్దతు ధర క్వింటాలు రూ: 2320 పొందాలని కోరారు. ఈ సారి సన్నాలకు మాత్రమే ప్రభుత్వం కల్పించిన రూ: 500 బోనస్ ధర పొందాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం తీసుకురావాలని, ప్యాడీ క్లీనర్‌తో శుద్ధి చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనాలని కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడీఓ ఖాజామోయినుద్దీన్, ఏపీఎం మట్టెల సంపత్, ఐకేపీ సిబ్బంది, సింగిల్ విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు మహిళ అగ్రనేత సుజాత అరెస్టు.. పోలీసుల బూటకపు ప్రచారం

**- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జోనల్ భ్యూరో కార్యదర్శి సమత**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మావోయిస్టు మహిళ అగ్రనేత కల్పన అలియాస్ సుజాతను పోలీసులు అదుపులోకి తీసుకున్నామంటూ పాలక ప్రభుత్వాలు పోలీసులు చేస్తున్న బూటకపు ప్రచారాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దక్షిణ్ సబ్ జోనల్ భ్యూరో కార్యదర్శి సమత శనివారం సాయంత్రం విలేకరులకు పంపిన ఒక సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. బ్రాహ్మణీయ హిందూత్వ, ఫాసిస్టు కగార్ పేరుతో జరుపుతున్న సామూహిక హత్యలకు, హత్యచారాలకు వ్యతిరేకంగా పోరాడుదామంటూ మావోయిస్టు నేత సమత తన లేఖలో పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదుల, దళారి నిరంకుశ బూర్జ్వ వర్గాల దోపిడి ప్రయోజనాలకు అడ్డంకిగా మారిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ని నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బిజెపి, తెలంగాణలో కాంగ్రెస్ ఒక్కటై ఆపరేషన్ కగార్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో 11రాష్ట్రాల ముఖ్యమంత్రులు పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, 2026 మార్చి వరకు మావోయిస్టులను నామరూపాలు లేకుండా చేస్తామని డేట్ ప్రకటించినట్లు తమ లేఖలో పేర్కొన్నారు. ప్రజలను, ప్రజాస్వామ్యవాదులను తప్పుదోవ పట్టించి, ఉద్యమాన్ని బలహీన పర్చడానికి పాలకవర్గాలు, పోలీసులు సుజాతను అరెస్టు చేసామంటూ ప్రచారం చేసారని, అది అంత తప్పుదమని సమత తన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న వారిపై పాలకప్రభుత్వాలు పోలీసులతో కలిసి సామ, ధాన, దండోపాయాలు అమలు చేస్తున్నారని, పార్టీపై దుష్ప్రచారం, అబద్దాలు వక్రీకరణాలు ప్రచారం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రజలలో మానసిక దాడులు, భయందోళనలు సృష్టించడానికి కామ్రెడ్ సుజాత అరెస్టు అయినట్లుగా బూటకపు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆందోళనకు గురికావద్దని మావోయిస్టు జోనల్ కార్యదర్శి సమత తన లేఖలో వివరించారు. అరెస్టు, దుష్ప్రచారం ప్రభుత్వాలు పన్నిన కుట్ర మాత్రమేనని, విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి విప్లవ ప్రజలపై పాలకవర్గాలు ఎల్ఐసి దాడులను కొనసాగిస్తున్నాయని అన్నారు. పీడిత ప్రజల నాయకత్వంపై కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడాన్ని తక్షణమే నిలిపివేయాలని, తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత వ్వం, బిజెపి ప్రభుత్వంతో కుమ్మక్కై కార్పోరేట్ల ప్రయోజనాలకు కొమ్ముకాస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చత్తీస్‌ఘడ్‌లో బిజెపి ప్రభుత్వ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి పార్టీ నిర్మూలనలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని మావోయిస్టు జోనల్ కార్యదర్శి సమత తన లేఖలో పేర్కొన్నారు. 20గ్రామాలు, ఈ గ్రామాలలో నివసించే 60వేల మంది పేద ప్రజలు నిర్వాసితులై చెల్లాచెదరు అవుతున్నారని, బస్తర్‌లో ప్రకృతి వనరులను కొల్లగొట్టడానికి ప్రభుత్వాలు పోలీస్ క్యాంపులు పెట్టి, ఆదివాసీ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారని, అడవుల నుండి ఆదివాసీలను తరిమి వేయాలంటున్నారని సమత తన లేఖలో పేర్కొంది. పీడిత ప్రజల పట్ల పాలక ప్రభుత్వాలు, పోలసులు ప్రదర్శిస్తున్న నిజాయితీలేని చత్తీస్‌ఘడ్ డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం అక్కడి ప్రజల బాగోగులకు పూనుకోకపోగా, తరతరాలుగా జీవిస్తున్న మాతృభూమి నుండి వారిని ఖాళీ చేయించడానికి కుట్రలు పొందుతున్నారని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. జనవరి 1వ తేది నాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ముదురువెండిలో ఆరు మాసాల చిన్నారి హత్యతో మొదలై నేటికి వరుస ఘటనలు వారం, పది రోజులకు ఒక ఊచకోత హత్య ఖాండను సృష్టిస్తున్నారని మావోయిస్టు నేత సమత తన లేఖలో పేర్కొన్నారు. హర్ర, రఘునాథ్‌పాలెం, తూలీ తూలీ పాములురు కరన్‌ఘడ్ ఘటనలతో మానవ సంహారాలతో ఆదివాసీ యువతను రైతులను, విప్లవకారులను స్త్రీ, పురుష బేదం లేకుండా సాముహిక హత్యలకు పాల్పడుతున్నారని అనేక ఘటనలలో గణనీయమైన సంఖ్యలో యువతను కాల్చి చంపి ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు మరణించారని పోలీసులు కల్పిత కథలు చెబుతున్నారని సమత తన లేఖలో పేర్కొంది. ప్రతి ఊచకోత తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వాటిని సాధికారత కల్పిస్తూ.. దోషులను పోలీసులను మెచ్చుకుంటూ నరేంద్రమోడి పాలనలో మావోయిస్టు రహిత భారతం నిర్మిస్తామని, గడువు ప్రకటిస్తున్నారని సమత తన లేఖలో పేర్కొంది. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారి శవాలను బాధిత ప్రజలు మోసుకుని వాస్తవాలతో ప్రపంచం ముందుకు వస్తున్నారు. పోలీసుల నేరాలను నమోదు చేయిస్తున్నారని, వారి వెంట ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు నిలిచి, క్షేత్రస్థాయి నివేదికలో నిజాలను వెలికితీస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలను ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేసిన సందర్భాలలో కనీసం మృతుల పేర్లైన ప్రకటించకుండా, కనీసం శవాల ముఖాలైన అగుపడకుండా, వాటిని పాలిథిన్ శవాలతో కప్పివేస్తూ, వాటిని గుర్తుతెలియని మావోయిస్టుల మరణం అంటున్నారని, శవాల పక్కన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం సర్దిపెడుతున్నారని, మరికొన్ని శవాలకు గెరిల్లా యూనిఫాంలు ఎక్కిస్తున్నారని మావోయిస్టు నేత సమత తన లేఖలో ఆరోపిస్తున్నారు. మధ్యభారతంలో దండకారణ్య ఆదివాసీ పీడిత ప్రజలపై కొనసాగుతున్న నిర్ధాక్షణ్యమైన కార్పోరేట్ పాశవిక కగార్ సైనిక దాడులను, ఊచకోతలను నిర్ద్వంద వ్వంగా ఖండించాలని ప్రజా యుద్దాన్ని ముందుకు సాగించాలని సమత పిలుపునిచ్చారు. సైనిక కగార్ అపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని దండకారణ్యంలో శాంతిని నెలకొల్పాలని దేశ సంపదను కాపాడుకోవాలని మావోయిస్టు జోనల్ కార్యదర్శి సమత తన లేఖలో పేర్కొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సుల్తానాబాద్ సర్కిల్‌లో ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొత్తం 57 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, తాగునీరు, కుర్చీలు మొదలైన సౌకర్యాలు కల్పించి, హమాలీల సంఖ్య ఎక్కువగా ఉండేటట్లు చూడాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్ధతు ధర, రైతులు తసుకు రావాల్సిన డాక్యుమెంట్ల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏఈఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికేట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి, ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, తహశీల్దార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# మైక్రో ఫైనాన్స్‌లోన్ రికవరిలో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు విరుద్ధంగా జిల్లాలో మైక్రో ఫైనాన్స్ రికవరీలో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. జిల్లాలో మైక్రో ఫైనాన్స్ కంపెని వారు వడ్డీ వ్యాపారులు లోన్ యాప్ సంబంధిత వర్గాల కిస్తిల చెల్లింపులకు రిజర్వ్ బ్యాంక్ ఆప్ ఇండియా జారి చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుందని లోన్ రికవరి కొసం వేధింపులకు గురి చేయడం ఇంటి దగ్గరకు వెళ్లి అవమానించడం ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడంలా మాని వేయాలని లేని పక్షంలో చట్ట ప్రకారం పోలీస్ కేసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మైక్రో ఫ్రైనాన్స్ వాళ్ళు డబ్బులు చెల్లించాలని వేధిస్తే బాధితులు నేరుగా తనను కలవాలని వేధింపు దారులు నుంచి రక్షన కల్పిస్తామని అన్నారు. అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడటం సరైన నిర్ణయం కాదని అన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో వసతులు ఏర్పాటు చేయాలి

**కేంద్రాలలో రైతులను ఇబ్బంది పెట్టవద్దు**

**గడువు తేదిలోగా సిఎంఆర్ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందస్తుగా అధికారులు అన్ని వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రోజున కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించిన వరిదాన్యం కొనుగోలు, ఖరీఫ్, రబీ 2023-24 సీజన్‌కు సంబంధించి కస్టం మిల్లింగ్ బియ్యం డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నిధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు రోజుల్లో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన అన్ని వసతులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేకంగా సన్నరకం వరిదాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన 63 కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేకంగా వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఇవో) ట్యాగింగ్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సన్నరకం వరి దాన్యం గుర్తించుటకు డయల్ కాలిపర్‌డివైస్‌ని వీలైనంత తొందరగా తెప్పించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అదే విధంగా ఖరీఫ్, రబి 2023-24 సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం అక్టోబర్ 31, 2024లోగా ఎఫ్సీఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ డంపింగ్, పాసింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా తగినన్ని రైల్ వాగన్స్ సమకూర్చుకొని, తగినంత స్టోరేజ్ స్పేస్ సమకూర్చుకోవాలని ఈ విషయంలో గడువు తేదిలోగా సిఎంఆర్ పూర్తి అయ్యే విధంగా ఎఫిసిఐ అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని తెలిపారు. డెలివరీ పూర్తిచేసి, తదుపరి ఖరీఫ్ 24-25 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి దాన్యం దిగుమతికి సిద్దంగా ఉండాలని రైస్ మిల్లర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.జితేంధర్‌రెడ్డి, జిల్లా మేనేజర్, సంబంధిత అదికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన తహశీల్దార్ అరెస్ట్



చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర మల్లేశంకు చెందిన భూమి సర్వే నెంబర్ 104, 105/అ, 105/అ/ఆ, 105/ఉ/అ, 105/ఊ ఉండగా, బాధితునికి సంబంధించిన వ్యవసాయ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన తహశీల్దార్ అరెస్ట్ అయ్యారు.


2లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 20, అక్టోబర్ 2024 | 16 పేజీలు

# మల్టీ లెవల్ మోసాలు

- డమ్మీ క్రిప్టో కరెన్సీలు
- ఎంఎల్ఎం ప్రోగ్రాంతో మోసపోతున్న ప్రజలు
- సంవత్సర కాలంలో 1,000 కోట్ల పైనే వ్యాపారం
- ఈ వ్యాపారాలలో ప్రభుత్వ ఉద్యోగులు
- విదేశీ పర్యటనలతో వ్యాపారాలు
- రోడ్డున పడుతున్న సామాన్య ప్రజలు
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు
- పలువురిపై కేసులు నమోదు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : డమ్మీ క్రిప్టో కరెన్సీతో, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో సామాన్య ప్రజలను, నిరుద్యోగులను, ఉద్యోగులను, అధిక మొత్తంలో సంపాదించవచ్చని విదేశీ పర్యటనలు విహారయాత్రల పేరుతో కోట్ల వ్యాపారం చేస్తుండగా కొందరు మోసపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సర కాలంగా క్రిప్టో కరెన్సీ పేరుతో డమ్మీ క్రిప్టో కరెన్సీ నిర్వహిస్తూ మల్టీ లెవెల్ మార్కెటింగ్ నిర్వహిస్తూ ఉద్యోగులను సామాన్య ప్రజలను కొద్ది మొత్తంలో డబ్బులు పెడితే ఎక్కువ మొత్తంలో సంపాద్వించవచ్చని మాయ మాటలు చెప్పి వారిని జాయిన్ చేసుకొని కొంతకాలం డబ్బులు అందజేసి మిగితా వారిని జాయిన్ చేస్తే కమీషన్ వస్తుందని లేకపోతే మీ డబ్బులు రావని మాయ మాటలు చెప్పి అధిక మొత్తంలో డబ్బులు కట్టించుకుంటూ మల్టీ లెవెల్ మోసాలకు పాల్పడుతున్నారు.

2 లో..

# ప్రతి బాలిక మరోకరికి స్ఫూర్తిదాయకం కావాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..



కరీంనగర్, ప్రభాతవార్త: ప్రతి బాలిక మరొక బాలికకు స్ఫూర్తిదాయకం కావాలనే నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించవలసిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు దసరా సెలవుల కారణంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగాయి.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ

## పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని టీ వర్క్ సీఈవోతో కలిసి పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్‌తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2 లో..



## హుజురాబాద్‌లో మైనర్ బాలిక కిడ్నాప్

పోలీసులు కేసు నమోదు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని బుడగజంగాల కాలనీకి చెందిన 16 ఏళ్ల ఓ మైనర్ బాలికను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లు, శుక్రవారం నుండి కనిపించకుండ పోవడంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# మల్టీ లెవెల్ మోసాలు

మొదటి పేజి తరువాయి...

వీరి మాయ మాటలు నమ్మి అనేక మంది నిరుద్యోగుల ప్రభుత్వ ఉద్యోగులు సామాన్య ప్రజలు వారి దగ్గరున్న డబ్బులే కాకున్న ఇతరుల దగ్గర అప్పులు తెచ్చి ఉన్న భూములు ఇండ్లను కుదువ పెట్టి కొందరు అమ్ముకొని ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీలతో పాటు మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థలతో డబ్బులు పెట్టి మోసిన పోయి రోడ్డున పడుతున్నారు.అంతే కాకుండా ఈ సంస్థలలో కొందరు డబ్బులు పెట్టగా కైండ్లు రూపంలో వారికి చూపిస్తూ రేటు పెరగడం కోసం వాటిని అమ్ముకోవద్దని కొత్తవారిని జాయిన్ చేయాలని జాయిన్ చేస్తే మీకు కమీషన్ ఎక్కువగా వస్తుందని మాయ మాటలు చెప్పి అనేక మోసాలకు పాల్పడుతున్నారు.అసలు వారిచ్చే కాయిన్లు క్రిప్టో కరెన్సీ సంస్థలలో అమ్ముకోరాదు. ఈ మోసపూరిత వ్యాపారాలు చేస్తూ అనేక మంది వద్ద నుండి డబ్బులు పెట్టించుకోగా కొందరికి డబ్బులు రాకపోవడంతో సంబంధిత వ్యక్తులపై స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కొందరిపై కేసులు నమోదు అయ్యాయి.

**పలువురు ఫిర్యాదుతో గుట్టురట్టు చేసిన జిల్లా పోలీసులు...** క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్ పేర్లతో పెట్టుబడి పెట్టిస్తూ ప్రజలను మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు చేశారు.ఇప్పుడున్న టెక్నాలజీతో ప్రజలను ఏదో ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు.కష్టపడకుండా డబ్బులు సంపాదించాలని దురాశతో కొంత మంది కలిసి ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వాళ్లని,వ్యాపారాలు చేసే వాళ్లని వారితో పాటు మద్య తరగతి వారిని ఏదో ఆశ చూపి బురిడి కొట్టించి వారందరినీ ఆన్‌లైన్ కాయిన్ వ్యాపారం గురించి తెలియపరిచి వారితో డబ్బులు కట్టిస్తున్నారు. అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ గుమ్మిడాల్ల నర్సయ్య,కోయల్కర్ వేణు,ఆరె రాజేష్,కురెల బాబు,కొట్టే మారుతి,తాటిపల్లి గ్రామం జగిత్యాల,ఇంకా కొంత మందిపైన కేసులు నమోదు చేయడం జరిగింది.అందులో భాగంగా శనివారం నమ్మదగిన సమాచారం జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ వారి సిబ్బందితో కలిసి అరవింద్‌నగర్ జగిత్యాలకు వెళ్లి పైన తెలిపిన వారిని పట్టుకున్నారు.మొదటగా గుమ్మిడల్లా నర్సయ్య అరవింద్‌నగర్,జగిత్యాలను విచారించగా మొత్తం నేరం ఒప్పుకొని అన్ని వివరించారు.తరువాత కోయల్కర్ వేణు జగిత్యాల,ఆరె రాజేష్‌కుమార్,కురెల బాబు,కొట్టే మారుతి,వారిని విచారణ మొదలు పెట్టారు.గుమ్మిడల్లా నర్సయ్య అరవింద్‌నగర్,జగిత్యాల అను అతను మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారం అయిన క్రిప్టో కరెన్సీ అనే వ్యాపారాన్ని జగిత్యాలలో ప్రారంభించి పైన తెలిపిన అందరితో కలిసి వ్యాప్తి చెందించారు.ఇతను రిక్సోస్ ట్రేడ్ ఆప్ అనే ఆన్‌లైన్ యాప్ ద్వారా యుఎస్‌డిటి బెప్ 20 అనే క్రిప్టో కరెన్సీని పైన తెలిపిన ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టండి మీకు యూయాస్ డాలర్ రూపంలో వస్తాయి.దాని కోసం ట్రస్ట్ వాలెట్ అనే డౌన్లోడ్ చేసుకోవాలి.లేకుంటే మాది పూచీకత్తు అంటూ 18 నెలలో 500 రోజులు పెట్టిన పెట్టుబడి కాకుండా 5 నుండి 10 రేట్లు వస్తాయని అని రోజుకు పెట్టుబడి పైన 1 శాతం చొప్పున కమీషన్ వస్తుందని అది డాలర్‌ల యొక్క ట్రస్ట్ వాలెట్ యాప్‌లో ఆడ్ అవుతాయని ప్రజలు మోసపూరిత మాటలు అనగా మీరు ఎంత మందిని జాయిన్ చేపిస్తే మీకు అంతా లాభాలు వస్తుందని పెద్దపెద్ద ఆశలు చూపించి వారందరినీ మభ్యపెట్టి ఇట్టి వ్యాపారంలో చాలా మంది ఉద్యోగస్తుల్ని చిన్న,మద్య తరగతి వారిచే పెట్టుబడి పెట్టించి నెలకి కొంత సొమ్ము వారికి చెల్లిస్తూ విస్తరించారు.ఇట్టి వ్యాపారానికి ఎటువంటి గుర్తింపు లేదు.బాధితులపై ఈ పథకం ప్రభావం తీవ్రంగా ఉంది.అమాయకుల నుంచి వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగం అవుతోంది.అక్రమార్కులు చేసిన తప్పుడు వాగ్దానాలను నమ్మి ఆర్థికంగా సామాన్య ప్రజలు నష్టపోతున్నారు.ఈ వ్యాపారం వెబ్‌పోర్టల్ పనిచేయకపోతే ముందుగా జాయిన్ అయిన వారు లభ్యపడతారని కానీ ఎక్కువ శాతం కొత్తగా పెట్టుబడి పెట్టిన వారు నష్టపోతున్నారు.ముందుగా జాయిన్ అయిన వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఈ వ్యాపారం రూపొందించబడింది.వీరు మొదటగా ఒకరిని జాయిన్ చేపించిన తర్వాత ఇంకొకరితో ఒత్తిడి తీసుకవస్తారు.మళ్లీ కొత్త వారిని జాయిన్ చేపిస్తారు.వీళ్లను ఏ1 గుమ్మడి నర్సయ్య యాప్‌లో ఖాతాను సృష్టించి ఆ తర్వాత యుఎస్‌డిటి బెప్ 20 ఖాతాను తెరిచారు.ప్రారంభ పెట్టుబడి 500 రోజుల వరకు లాక్ చేయబడిందని ఆ తర్వాత పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు అవుతుందని చెబుతాడు.అయితే అతను కనీసం డాలర్ 3 వేలు (సుమారు 2,52,000) పెట్టుబడితో ఐదుగురిని చేర్చినట్లయితే అతను నిర్ణీత కమీషన్ రేటుతో రోజువారీ ఆదాయాన్ని పొందడం పొందుతారు.ఇదే కాక ఇంకొక బిజినెస్‌లో కొత్త చేరికలు గొలుసు కట్టులో గొలుసు పెరిగే కొద్ది కమీషన్ కూడా పెరుగుతుంది.పెట్టుబడి పెట్టిన డబ్బు విలువ 5 నుండి 10 రేట్లు పెరుగుతుందని వాగ్దానం చేస్తారు.లాభదాయకమైన ఒప్పందాలను అందించడం తప్పుడు వాగ్దానాలు చేయడం ద్వారా ఒక వ్యక్తిని స్కీమ్‌లో చేర్చవచ్చని గుమ్మిడలా నర్సయ్య వాళ్లని నమ్మిస్తాడు. అమాయక ప్రజలను నమ్మించి యుఎస్‌డిటి బెప్ 20లో పెట్టుబడి పెట్టామని నమ్మించి గతంలో వారు అందరూ స్నేహితులు కోయల్కర్ వేణు ఆరే రాజేష్ కుమార్ కురెల బాబు కొట్టే మారుతి కొంతమందితో ఇతను కుట్ర పన్నారని ఇతను ఒప్పుకున్నాడు. ఈ సమాచారాన్ని గ్రూప్‌లో చేరవేస్తూ అందరినీ ఆశ చూపిస్తూ చాలా పెద్ద ఎత్తున ప్రజలందరినీ మోసం చేసి జాయిన్ చేపిస్తారు.ఇప్పటికైనా జిల్లా వాసులు ఇలాంటి మోసపూరితమైన బిజినెస్లకు మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు ఇలాంటి ఆన్‌లైన్ బిజినెస్లకు పెట్టుకోవద్దని,మీ కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని ఇలాంటి వారు మళ్లీ ఎవరైనా వస్తే జగిత్యాల జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వగలరని టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు.




## ప్రతి బాలిక మరోకరికి స్ఫూర్తిదాయకం కావాలి

మొదటి పేజి తరువాయి...

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అంతరిక్షంలోకి వెళుతున్నారని గర్వంగా చెప్పుకుంటున్నా ఈ రోజుల్లో భ్రూణ హత్యలు జరగడం బాధాకరమన్నారు. ప్రతి రంగంలో మహిళలు ఉన్నప్పటికీ వారి పట్ల చిన్నచూపు ఇంకా తగ్గలేదన్నారు. యుక్త వయసు రాగానే బాలికకు సమాజం పట్ల భయాన్ని నూరిపోస్తున్నామని తెలిపారు. జీవితంలో బాలిక ధైర్యంగా ముందుకు సాగాలని, చదవుడం ఒక్కటే ఎదగడానికి మార్గమని తెలిపారు. ప్రతి బాలిక మరో బాలికకు అవసరమయ్యే సహాయ తప్పకుండా చేయాలని సూచించారు.మహిళకు సానుభూతి అవసరం లేదని సాహసంతో ముందుకు సాగాలని సూచించారు. బాలుడికి ఇచ్చే ప్రోత్సాహాన్ని అవకాశాన్ని బాలికకు కూడా ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. తల్లికి మించిన దైవం లేదని ఏ సమస్య వచ్చినా తల్లికి చెప్పాలని, తల్లి మాటలు వినాలని విద్యార్థులకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ




బాలికల పట్ల వివక్ష కుటుంబం నుంచి మొదలవుదుందని, ఆ దురాచారాన్ని వీడాలని అన్నారు. ఆడపల్లి ఎవరికీ బయపడాల్సిన అవసరం లేదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఏసీపి మాదవి బాలికా సంరక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత, సిడబ్ల్యూసి సభ్యురాలు రాధ, వివిధ పాఠశాలల బాలికలు పాల్గొన్నారు.

## అనేక హామీలు ఇచ్చి ఏవీ నెరవేర్చక నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- ఎల్లంపల్లి నుంచి గోదావరిలోకి నీరు విడుదల చేయాలి
- జనగామ రైతులకు సాగునీరు అందించాలి
- మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి
- జనగామ శివారు గోదావరిలో వంట వార్పు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఏవీ నెరవేర్చక ప్రజలను, రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. జనగామ గ్రామంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామ శివారు గోదావరి వద్ద ఇసుకలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వంట వార్పు చేపట్టారు. రైతులతో కలిసి భోజనం చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలను ఇచ్చిన గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని, ఇటీవల కాలంలో గోదావరి నది పూర్తి స్థాయిలో ఎడారిగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో ఉన్న నీటిని విడుదల చేయకపోవంతో గోదావరిలోకి నీరు రావడం లేదని, వెంటనే ఎల్లంపల్లి నుంచి నీటిని విడుదల చేయాలని అన్నారు. గతంలో గోదావరిలో నీరు ఉన్న సమయంలో రైతులు మోటార్ల ద్వారా నీటిని తీసుకు వారని స్పష్టం చేశారు. పొలాలు కోతకు వచ్చిన సమయంలో గోదావరిలో చుక్క నీరు లేకపోవడంతోరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రభుత్వం ప్రాజెక్టల రిపేరు పేరుతో నీటిని వదలకుండా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి



కెసిఆర్‌పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ఎంతో మంది పేద ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డున పడేశారని, ముఖ్యమంత్రి వైఖరితో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మామీలను అమలు చేయకుండా ఎవరూ అడగని పనులను చేస్తూ దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని అన్నారు. వెంటనే గోదావరిలోకి నీరు వదలి జనగామ రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి రావు, కార్పొరేటర్లు జనగామ కవిత, సరోజిని శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, అచ్చ వేణు, తోకల రమేష్, నూతి తిరుపతి, బొడ్డు రవీందర్, తోట వేణు, అడప శ్రీనివాస్, పిల్లి రమేష్, సదానందం, సట్టు శ్రీనివాస్, పొలాడి శ్రీనివాస రావు, యాసర్ల తిమోతి, వెంకన్న, కోడి రామకృష్ణ, అల్లం అయిలయ్య తదితరులున్నారు.

## నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ



మొదటి పేజి తరువాయి...

శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్‌తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎటిసి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఎటిసి కోర్సుల ద్వారా మార్కెట్‌లో యువతకు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఎటిసి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటి వరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటిసి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనంలో రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## హుజురాబాద్‌లో మైనర్ బాలిక కిడ్నాప్

మొదటి పేజి తరువాయి...


పట్టణానికి చెందిన కోమల-సాయిలు దంపతుల చిన్న కుమార్తె శుక్రవారం సాయంత్రం కిరాణ షాపులో వస్తువులు కొనుగోలు చేయడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కొంతసేపు పలు చోట్ల వెతికినప్పటికి ఆచూకీ తెలియరాలేదు. మైనర్ బాలికను ఆ ప్రాంతానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి తన వెంట తీసుకెళ్లినట్లు చుట్టు పక్కల చూసిన స్థానికులు పట్టణంలో ఆ నోట, ఈ నోట బాహటంగా చెబుతున్నారు. కిడ్నాప్‌కు గురైన మైనర్ బాలిక ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ బాలికను తీసుకెళ్లిన వ్యక్తికి భార్య, పిల్లలు ఉన్నట్లు తెలిసింది. శేఖర్ బాలికకు మాయమాటలు చెప్పి, ప్రలోభపెట్టి కిడ్నాప్ చేసి తీసుకెళ్లినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు బాలిక తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తల్లిదండ్రులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పోలీసులు శేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజురాబాద్ పోలీసులు తెలిపారు. బాలిక ఆచూకీ ఎక్కడ తెలిసిన సెల్ నెంబర్ 9618473587 నెంబర్‌కు హుజురాబాద్ సిఐకి ఫోన్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు. ఈ బాలిక కనిపించకుండపోవడం హుజురాబాద్ ప్రాంతంలో కలకలం రేపుతుంది.

## భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన

# తహశీల్దార్ అరెస్ట్

మొదటి పేజి తరువాయి...

తనకు తెలియకుండానే అదే గ్రామానికి చెందిన సలేంద్ర లక్ష్మి, సలేంద్ర వేణుకు గతంలో చందుర్తి తహశీల్దార్‌గా పని చేసిన దర్పల్లి నరేష్ సహాయంతో ఫిర్యాదుదారుని భూమిని నిందితులు బోయినపల్లి మండలం అనంతపల్లికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్‌ను చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలోని బాధితుడి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నకిలీ రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా 25.07.2024న చందుర్తి గ్రామీణ బ్యాంకులో రుణం కూడా తీసుకున్నారని సలేంద్ర మల్లేశం ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి, కేసు విచారణలో భాగంగా తహశీల్దార్ నరేష్ చందుర్తి నందు విధులు నిర్వహిస్తున్న సమయంలో చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో యొక్క పేరు మీద ఉన్న భూమిలో ధరణి పోర్టల్‌లో తప్పుడు డాక్యుఎంట్లు అప్లోడ్ చేసి బాధితుని పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని నిందితుడు సలేంద్ర వేణు మరో ఐదుగురి ప్రోత్బలంతో దురుద్దేశంతో పట్టా మార్పిడి చేశాడని, ధరణి పోర్టల్ నుంచి బ్యాక్ అండ్ డాటా తీసుకొని చూడగా, సదరు తహశీల్దార్ నరేష్ ఫేక్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసి వారికి సహకరించాడని నేరం రుజువు కావడంతో తహశీల్దార్ నరేష్‌ను అరెస్ట్ చేసి వేములవాడ కోర్టులో హాజరు పరచడం జరిగిందని సిఐ తెలిపారు. ఒకరి పేరుపై గల వ్యవసాయ భూమిని మరొకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలియడంతో తహశీల్దార్ నరేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని అన్నారు. తహశీల్దార్ నరేష్ బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.



# కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై నిర్లక్ష్యం సరికాదు

**-తడిచెత్త,పొడిచెత్త వేరు చేసే సేకరించాలి**
**-నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు**
**-ఆగ్రహం వ్యక్తం చేసిన రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్**
**-అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మాసూద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై నిర్లక్ష్యం వహించడం సరికాదని,కుక్కల బెదడను పూర్తిస్థాయిలో తొలగించాలని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మాసూద్ పేర్కొన్నారు.జగిత్యాలకు శనివారం విచ్చేసిన రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మాసూద్ స్వాగతం తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్. తదుపరి చైర్‌పర్సన్‌తో జగిత్యాల మున్సిపాలిటీ బయో మైనింగ్, కంపోస్ట్ షెడ్స్ ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేర్ సెంటర్లను సందర్శిం చిన రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మాసూద్ మాట్లాడుతూ ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేర్ సెంటర్,బయో మైనింగ్ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమినల్ బర్త్ కంట్రోల్ కేర్ స్టోరేజ్ కెపాసిటి పెంచి వీలైనంత తొందరలో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి చేయాలని,అలాగే ఇంటింటి తడి,పొడిచెత్త



సేకరణ 100 శాతం చేసి సేంద్రీయ ఎరువులు తయారు చేయాలని కోరారు.వీరి వెంట మున్సిపల్ జగి త్యాల,కోరుట్ల,మెట్‌పల్లి, రాయి కల్,ధర్మపురి కమీషనర్లు,కౌన్సిలర్ దేవేంధర్ నాయక్,మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## జాతీయ తృణధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శనలో జగిత్యాల మండల సభ్యురాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో జరిగిన జాతీయ తృణదాన్యాల (మిల్లెట్స్) ఆహార పదార్థాల తయారీ ప్రదర్శనకు జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యురాలు భారతపు శ్యామల తయారుచేసే ఆహార ఉత్పత్తుల ప్రదర్శించడం జరిగింది.ఇట్టి ప్రదర్శన రెండు రోజుల పాటు జరిగింది.తెలంగాణ రాష్ట్రం నుండి రెండు యూనిట్లు ఒకటి గద్వాల జిల్లా నుండి ఇంకోటి జగిత్యాల జిల్లానుండి ప్రదర్శనకు ఎంపిక అవ్వడం అభినందనీయం అని జిల్లా ఐకెపి సెర్ప్ అధికారులు మండల సెర్ప్ అధికారులు గ్రామ స్థాయి సిబ్బంది మండల గ్రామ సమాఖ్య సభ్యులు అభినందించారు.

## జగిత్యాల రెడ్డి ఐక్యవేదిక జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘంలో జరిగిన జగిత్యాల రెడ్డి ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బద్దం శ్రీనివాస్‌రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మిట్టపల్లి తిరుపతిరెడ్డిలకు రాష్ట్ర అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, నియామకపత్రాలు అందజేశారు.అలాగే యువజన విభాగం అధ్యక్షులుగా మ్యాడపు సతీష్‌రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఎలిమినేటి సుమన్‌రెడ్డి,నియామక పత్రం అందజేశారు.ఎన్నికైన కార్యవర్గం అధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి,ఉపాధ్యాక్షులు నిమ్మల శేఖర్‌రెడ్డి,గూడ రమేష్‌రెడ్డి, సుంకెట దశరథరెడ్డి,చల్ల శ్రీనివాస్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కుంట తిరుమల్‌రెడ్డి,మందల గోపాల్‌రెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి,కోశాధికారి ఎడమల సతీష్‌రెడ్డి,కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి,పన్నాల మహేందర్‌రెడ్డి,కాలగిరి మధుసూదన్‌రెడ్డి,ఎనుగు తిరుపతిరెడ్డి, సురకంటి శ్రీనివాస్‌రెడ్డి,యువజన విభాగం అధ్యక్షులు మ్యాడపు సతీష్‌రెడ్డి,ఉపాధ్యాక్షులు నోముల గోపాల్‌రెడ్డి,బద్దం రాంరెడ్డి, తీపిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,దమ్మ జితేంధర్‌రెడ్డి,సంయుక్త కార్యదర్శులు బద్దం రాజేష్‌రెడ్డి,బండ నరసింహారెడ్డి,నేరెళ్ల శ్రావణ్‌రెడ్డి,మిగితా పదవులకు పోటీ ఉన్నందున సోమవారం రోజున భర్తీ చేయడం జరుగుతుంది.

## కల్లెపెల్లి ఆంజనేయులకు ప్రపంచ రికార్డులో స్థానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల వాసి స్టాండర్డ్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ కల్లెపల్లి ఆంజనేయులకు జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదిం చారు.వివరాల్లోకి వెళితే స్థానిక జగిత్యాల పట్టణం తీన్కని చౌరస్తాయందు స్టాండర్డ్ ఉర్దూ మీడియం స్కూల్‌ను గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తూ మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చినందుకు గాను ఒక హిందువుగా మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ మీడియం విద్యను అందిస్తున్న ఏకైక వ్యక్తిగా ఆయన ఈ గుర్తింపు సాధించారు.ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించినందుకు పోషకులు శ్రేయోభిలాషులు,ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు.

## ఫోరం జర్నలిస్టుల విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గా చర్లపల్లి సురేష్ గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జర్నలిస్టుల విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రైలు ఢీకొని మహరాష్ట్ర వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ దగ్గర సమీపంలో గల గొల్లపల్లి రైల్వే గేట్ దగ్గర మహరాష్ట్ర చని గ్రామానికి చెందిన పురుషోత్తం శ్రావణ్ ఘూటి (23)చెన్నైలో కూలి పనిచేయడానికి వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్ళడానికి ఏదో ట్రైన్ లో ప్రయాణం చేస్తు మార్గ మధ్యలో ట్రైన్ దిగి కొన్ని రోజులుగా పోత్కపల్లి ఏరియాలో తిరుగుచూ శుక్రవారం గొల్లపల్లి రైల్వే గేట్ దగ్గరలో మతిస్థిమితం సరిగా లేనట్లు ప్రవర్తిస్తూ రైలు పట్టాలపై తిరిగాడు అని, ట్రాక్ పక్కన గల వ్యవసాయదారులు ఇచ్చిన సమాచారం వలన తెలిసిందని, శనివారం ఉదయం బహుశా రైలు పట్టాల పై తిరుగుతూ ఏదో రైలు బండి ఢీకొనుట వలన చనిపోయి ఉంటారని, అతని వద్ద లభించిన ఫోన్ నెంబర్స్ ఆధారంగా అతని కుటుంబ సభ్యులకు తెలియపరిచామని రైల్వే పోలీస్ జి. తిరుపతి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గుంజపడుగు మిని ఎటిఎంలో కత్తితో దొంగ హల్‌చల్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని గంజపడుగ గ్రామంలోని మిని ఎటిఎంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి కత్తితో ముఖానికి బట్టకట్టుకుని బెదిరించి హల్‌చల్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామంలోని ప్రధాన రహదారిలో ఒక మహిళ నడిపిస్తున్న మిని ఎటిఎంలోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి కత్తితో బెదిరించాడు. మహిల అరవటంతో పారిపోయాడు కాగా అక్కడున్న సిసి కెమెరాల్లో అతని ఫోటోలు వీడియో లభించటంతో వాటిని పోలీసలు విడుదల చేశారు. కాగా ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరైన గుర్తుపట్టితే మంథని ఎస్సై, సిఐ లకు సమాచారం కాని పోలీసుస్టేషన్‌లో సమాచారం తెలుపాలని పోలీసులు తెలిపారు. కాగా ఈ సంఘటన మంథని ప్రాంతంలో చర్చనీయాంశమైంది.

## టిఆర్‌నగర్ మాజీ సర్పంచ్ మృతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం తారకరామా నగర్ కాలనీ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్(50) కాలేయ సంబంధిత వ్యాధితో భాధపడుతూ శనివారం మృతి చెందారు.అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్‌ను హైదరాబాద్‌కు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.శ్రీనివాస్ సర్పంచ్ పదవి కాలం అనంతరం ఆయన భార్య శారద రెండు పర్యాయాలు తారక రామారావు నగర్‌కు సర్పంచ్‌గా పనిచేశారు.శ్రీనివాస్‌కు భార్య శారద ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అదుపు తప్పిన కొత్త వాహనం

**-పలువురికి గాయాలు**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోతె బైపాస్‌రోడ్డులో శుక్ర వారం రాత్రి రోడ్డు ప్రమాదం జరి గింది. కొత్త కారు అతివే గంతో అదుపు తప్పి రోడ్డు ప్రక్కన కాలువలో పడి పోయింది.కారు ప్రమా దంలో కారులో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారు ఎల్లారెడ్డిపేట మండల వాసులుగా గుర్తించారు.వారి పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది.

## నేడు చేప పిల్లల పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువులో ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మత్స్య శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

VAARTHA CLASSIFIEDS

EDUCATION

★ SEBI & NISM సర్టిఫైడ్ నిపుణుల చేత స్టాక్ మార్కెట్ శిక్షణ నేర్చుకొని ఆర్థిక స్వాతంత్ర్యం పొందండి. Zoom క్లాసుల కోసం వెంటనే సంప్రదించండి : 9666960921.

(Ro.No.27093)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా కోల రాజు

రాయికల్, ప్రభాతవార్త:



రాయికల్ మండలంలోని రామాజీ పేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కోల రాజును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయికల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోల రాజు చేసిన సేవలను గుర్తించి ఆయనను మండల అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమించబడిన కోల రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని. తనను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, నియామకంకు కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగెల రవీందర్, జగిత్యాల జిల్లా నాయకులు పడాల శ్రీను, చింతల గంగాధర్, నాచుపల్లి గంగారెడ్డి, రాయికల్ మండల, గ్రామాల తెలంగాణ ఉద్యమకారులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న జిల్లా స్థాయి పాఠశాల అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా రెండోరోజు అండర్ 14,అండర్ 17 బాలురకు అథ్లెటిక్స్ నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ఇందులో గెలుపొందిన విజేతలకు ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ మెడల్స్ అందించారు.ఈ పోటీల నిర్వహణలో జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరాం నాయక్,పేట అద్యక్షులు విశ్వ ప్రసాద్,కార్యదర్శి అశోక్,పిడిలు కృష్ణప్రసాద్,అంజయ్య,పుష్పలత,వెంకటలక్ష్మి,సాగర్,వేణు,బాస్కర్,గంగసాగర్,అంజయ్య,కిషోర్,ప్రశాంత్,భూమేశ్‌లు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన పొలాస రాజన్న గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జాజాల రమేష్ శనివారం వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు సాయం అందించారు.మరికొందరు దాతలు స్పందించి రాజన్నకు సాయం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు తిరుపతి,మల్లేశం,నరేష్,గంగన్న,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అధ్యక్షులను సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా కమిటీ

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో శనివారం ఆల్ ఇండియా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన సిహెచ్ నాగ నిర్మల, జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎస్ శ్రావణిలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు మ్యాకల సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టేకుమల్ల సమ్మయ్య, సుతారి రాములు, ముక్రమ్, శాంతక్క, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమ ధర్మరాజు శనివారం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు పేద పండితులు పురుష సూక్తం, మన్య సూక్తం,ఆయుష్య హోమం,అభిషేకం, హారతి, మంత్ర పుష్పం తదితరులు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్‌లో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం పర్యటన

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో శనివారం రోజున నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ డాక్టర్.వి.సుబ్రమణ్యం రెడ్డి,టీం నెంబర్ జయప్రకాష్ పర్యటించి కేంద్ర నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం,సెర్ప్ పథకం,పెన్షన్ వంటి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెర్ప్ అధికారి శ్రీనివాస్,జగిత్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి,మండల పంచాయతీ అధికారి వాసవి ఉపాధి హామీ పథకం టిఎ దయాకర్,ఎపిఎం గంగాధర్,ఏపివో,సంబంధిత పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## వయోధికులకు టాస్కా ఆసరా

**- సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త:



సీనియర్ సిటీజన్స్ (వయో వృద్దుల) కోసం మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కోరుట్ల డివిజన్ కార్యాలయంలో వయోధికుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టంపై హరి అశోక్‌కుమార్ వయోధికులకు, వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహణ కల్పించారు. సీనియర్ సిటీజన్స్ పిలుపు పత్రికలను ఆయన ఆవిష్కరించారు. వయోవృద్దులు తమను నిరాదరిస్తున్న కొడుకులపై కోరుట్ల డివిజన్ టాస్కా సంఘానికి ఫిర్యాదు చేసిన కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.సి హన్మంత్‌రెడ్డి, పబ్బా శివానందం, గంటేడి రాజ్‌మోహన్, ఎన్. లక్ష్మి, నారాయణ, ఎండి సైపోద్దిన్, రాజయ్య, సబిత, శ్రీరాములు, చిలుక గంగారాం సీనియర్ సిటీజన్స్‌లు పాల్గొన్నారు.

## నిధుల మంజూరికి సహకరించిన ఎమ్మెల్యేకు సన్మానం

రాయికల్, ప్రభాతవార్త:

రాయికల్ మండలంలోని చర్లకొండాపూర్ నుండి మైతాపూర్ వరకు బిటీ



రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి 86 లక్షల నిధులు మంపూరుకు కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను గ్రామస్థులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా చర్లకొండాపూర్ గ్రామస్థులు ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏషాల సాయిరెడ్డి, దేవుని రవి, ఆకుల గంగారెడ్డి, ఏషాల చిన్న నర్సయ్య, దేవక నరేష్, దువాక నాగరాజు, భూపతి హరీష్, జగసంద్రపు శంకర్, మెండే చిన్ననర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతి కి పూర్వ వైభవం పట్ల హర్షం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని కళలకు నిలయమైన కళాభారతికి పూర్వ వైభవం తేవడానికి జిల్లా కలెక్టర్ పూను కోవడం పట్ల కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు హర్షం వ్యక్తం చేశారు. కళాభారతిలో గతంలో అనేక సాంస్కృతిక ప్రదర్శనలు కళాకారులకు నిలయంగా ఉండేదని, తర్వాత కాలంలో కళాభారతి లో ప్రదర్శనలు ఇవ్వలేకపోవడంతో కళాకారులు ఇబ్బంది పడేవారని అన్నారు. జిల్లా కలెక్టర్ ముందుకు రావడం, దానికి పూర్వ వైభవం తేవడానికి ప్రయత్నించడం హర్షనీయమని అన్నారు. ఈ సమావేశంలో కళాకారులు కెడి రాజు, అనిల్ కుమార్, రమేష్, ఆవునూరి సుధాకర్, పంజాల రాం నారాయణ గౌడ్, చొల్లేటి రాజన్న, సదానందం, ఎండి. సౌకత్, బుర్ర నటరాజ్, బంగారం కిషన్, బాబు రావు, రాజూరి రాజు, ఇంద్ర కిరణ్, దప్పు సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే వ్యాధుల నివారణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వ్యాధులు వ్యాపించే తీరు పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్నట్లయితే వాటిని నివారించడం సులభం అవుతుందని ఐసిటిసి కౌన్సిలర్,ఎం.రవీంధర్ అన్నారు.స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు శనివారం హెచ్‌ఐవి,ఎయిడ్స్ వ్యాపించడానికి కారణాలు,నిరోధానికి తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించారు.హార్మోన్ల ప్రభావంతో ఈ వయస్సులో బాలికలు అరక్షిత లైంగిక కార్యకలాపాల్లో పాల్గొన రాదని సూచించారు. కార్యక్రమంలో ఐసిటిసి ఐటిసి ఎ.రాజు,లింక్ వర్కర్ జి.పద్మ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి,అధ్యాపకులు తిరుపతి,సునీత,శ్రీలత,శిల్ప,మాధవి,స్వరూప,రాజయ్య,జగన్ పాల్గొన్నారు.



# ఆడబిడ్డల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహిళల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణానికి చెందిన ముగ్గురు ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల విలువగల చెక్కులను శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల జ్యోతి,కౌన్సిలర్‌లు తోట మల్లికార్జున్,పద్మ శేఖర్,రజి, నాయకులు మనాల కిషన్,దుమాల రాజ్‌కుమార్, ప్రభాత్‌సింగ్ ఠాగూర్,జిలాని,దాసరి ప్రవీణ్,గుమ్ముల అంజయ్య,రాజేశం,నాయకులు తదితరులు



పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రకు స్వాగతం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రవేశించిన తెలంగాణ ఉద్యమకారులకు స్వాగతం పలికిన బీర్‌పూర్ గ్రామానికి చెందిన సల్ల లక్ష్మణ్,గర్షకుర్తి రమేష్.వివరాల్లోకి వెళితే ఆదిలాబాద్ జిల్లా నుండి హైదరాబాద్ వరకు ప్రారంభించిన పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలం,ఆయన అనుచరులతో చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా బీర్‌పూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ రమేష్ వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉద్యమ కారులు,ఉద్యమకారుడు ఘర్షకుర్తి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ కల సాకారం చేసుకునేందుకు జరిగిన నాటి పోరాటంలో సకల జనుల పాత్ర మరువలేనిది.ఉద్యమంలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారు. అరెస్టులు,లాఠీ చార్జీలు,దాడులు,జైలు జీవితాలు అన్నింటిని ఎదిరించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించు కున్నాము.ఫలితంగా 10 సంవత్సరాల పాటు కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించింది. అందరికీ న్యాయం చేస్తాడని నమ్ముకోవడం,ఉద్యమకారుల సహకారం వల్లనే రెండుసార్లు అధికారం చేపట్టగలిగింది కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తానని సోనియా గాంధీని నమ్మించి మోసగించిన ఘనుడు కెసిఆర్ అని,తెలంగాణలో విద్యార్థి,యువత ఆత్మ బలిదానాలకు చలించి సోనియా గాంధీ ఆనాడు తెలంగాణ రాష్ట్రంగా ప్రకటించారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చి



ఉద్యమకారులు చేస్తున్న న్యాయబద్ధమైన కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు,ప్రజలు సహకరించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ జాప్యం లేకుండా నెరవేర్చాలని అన్నారు.ఈ పాదయాత్రలో బీర్‌పూర్ మండల ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# దారి ఇప్పించాలంటూ రైతుల ఆందోళన

**తహశీల్దార్‌కు వినతి**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వ్యవసాయ పొలాలలోనికి వెళ్లడానికి దారి ఇప్పించాలని కోరుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల బిబిరాజ్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు గొల్లపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసారు.అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు.గత కొన్ని సంవత్సరాల క్రితం గొల్లపల్లి మండలంలోని బిబిరాజుపల్లి,శ్రీరాములపల్లి రైతుల వ్యవసాయ భూముల పంటల సాగు కోసం ఎస్సారెస్పీ అధికారులు డి64/ఎ గల కాలువను తవ్వారని అట్టి కాలువలో బిబిరాజుపల్లి గ్రామానికి చెందిన చాలా మంది రైతులు భూములు కోల్పోయామని రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం అందలేదని రైతులందరూ స్వచ్ఛందంగా పట్టా భూముల నుండి కాలువ తీయడానికి సమ్మతించామని అట్టి కాలువ పక్క నుండి రైతులందరూ తమ పొలాలకు వెళ్లే విధంగా దారి కూడా వదిలామని కానీ బిబిరాజుపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు అట్టి దారి నుండి ఇతర రైతులు వెళ్లకుండా అడ్డుకుంటున్నాడని దారి లేకపోవడం వల్ల కింద రైతులు ఇబ్బందులు పడుతున్నారని దారి ఇప్పించాలని కోరుతూ గొల్లపల్లి తహశీల్దార్ ఆఫీస్ ముందర రైతులు ఆందోళన చేసి తహశీల్దార్ వరందన్‌కు వినతి పత్రం అందించారు.కాలువ కింద భూములు కోల్పోయిన వారి వివరాలు పరిశీలించి దారి విషయంలో ఉన్నతాధికారులకు నివేదిస్తానని రైతులకు తెలిపి ఆందోళన విరమింపజేశారు.

# ఇరుకు రోడ్లతో ప్రజల ఇక్కట్లు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొలువై గ్రామంలో ఇరుకురోడ్లతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నట్లు తెలిపారు.వివరాల్లోకి వెళితే కొల్వాయి గ్రామం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామ ఈ గ్రామం నుండి చుట్టుప్రక్కల గ్రామాలకు రాకపోకలు సాగుతుంటాయి.కానీ గత కొంత కాలంగా రోడ్డుకు ఇరువైపులా మెయిన్‌రోడ్ ముందు వరకు నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల బస్టాండ్ పరిధిలో గౌడ సంఘం సంబంధించిన గదుల ముందు రోడ్డుపైకి వచ్చేలాగా పూర్తిగా బండలతో మూసివేసి రోడ్డు వరకు ప్రహరీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.దీని వలన బస్టాండ్ ప్రాంతంలో ఒకేసారి ఎదురెదురుగా రెండు వాహనాలు వచ్చినప్పుడు ఎటు వెళ్లలేక ఒక్కోసారి వాహనాలు ఒకదానికొకటి రాక్కున్న విధంగా వెళ్తున్నట్లు బైక్‌పై వెళ్లే వాహనదారులకు యాక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.అంతే కాకుండా ఈ ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా మారడంతో ఆటోలు నిలపడానికి కూడా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామం కాబట్టి అధికారులు రోడ్డును ఆనుకొని వచ్చే నిర్మాణాలను జరగకుండా మొదట్లోనే ఆపివేస్తే గ్రామానికి మేలు చేసిన వారు అవుతారని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# బీర్‌పూర్ మండలం నూతన వ్యవసాయ అధికారి బాధ్యతల స్వీకరణ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నూతన వ్యవసాయ అధికారి(ఏవో)గా ఎం.రాజ్‌కుమార్ శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన వ్యవసాయ అధికారికి బీర్‌పూర్ మండల రైతు వేదికలో మండల పెస్టిసైడ్ డీలర్స్,ఏఈవోలు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన ఏవో మాట్లాడుతూ మండల రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎటువంటి సమస్య ఉన్న తక్షణం పరిష్కరిస్తానని గతంలో కంటే ఇంకా మంచి సేవలు రైతులకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగేళ క్లస్టర్ ఏఈవో అయ్యోరి వినోద్,కొల్వాయి క్లస్టర్ ఏఈవో వి.శిరీష,బీర్‌పూర్ మండలం పెస్టిసైడ్స్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



# జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే స్థాయి పోటీలో శ్రీచైతన్య విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొందిన శ్రీ చైతన్య హైస్కూల్ సిబిఎస్‌ఈ స్కూల్‌కు చెందిన ఎస్ అంజికుమార్ 8వ తరగతి విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలో జరగనున్న కరాటే పోటీలకు హాజరుకానున్న అంజికుమార్ ఈనెల 18వ తేది పొన్నాల గార్డెన్‌లో జరిగిన అండర్ 14 బాలుర కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి,డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి,ప్రిన్సిపల్ పూర్ణచందర్,పిఈటిలు ప్రశాంత్, వెంకటేష్,పాఠశాల అధ్యాపక బృందం.

# లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో భక్తులచే విశేష పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ప్రజలు లక్ష్మి నరసింహస్వామి వారికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ పూజలలో మూల విరట్‌కు పూజలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని కానుకలు సమర్పించుకున్నారు.ఆశ్వీజ శనివారంను పురస్కరించుకొని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదంను చేశారు.ఇట్టి కార్యక్రమంను శ్రీలక్ష్మి నరసింహస్వామి ఉపసకులుశ్రీపూర్ణచంద్ర చార్యులు పర్యవేక్షణలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంను భక్తులు ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో అక్షర హైస్కూల్లో హిందూ నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వివరాల్లోకి వెళితే కొల్వాయి గ్రామంలో యువత అంతా కలిసి పిల్లలకు చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు క్రమశిక్షణ కలిగి ఉండటానికి నిత్యం భగవంతుని నామస్మరణ అవసరమని పురాణాలకు సంబంధించిన జ్ఞానం ప్రతి విద్యార్థి పెంపొందించుకునేందుకు మంచి అలవాట్లు నడవడిక ఏర్పరచుకునేందుకు హనుమాన్ చాలీసా పారాయణం ఒక మార్గమని ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ద్వారా మంచి జ్ఞానాన్ని దివ్య శక్తిని పొందడంతో పాటు మంచి అలవాట్లు పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలువై గ్రామ ప్రజలు యువత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ**

మెట్‌పల్లి, ప్రభాతవార్త :
వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తూ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ తెలిపారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో జన ఆరోగ్య సమితి సమావేశాన్ని మండల పరిషత్ ప్రత్యేక అధికారి సత్యనారాయణ అధ్యక్షతన మండల వైద్యాధికారి డా. ఏ. అంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలు, అన్ని గ్రామాలో గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని అలా చేయడం వల్ల త్వరగా చికిత్స ప్రారంభించవచ్చునని, ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేటట్లు చూడాలని అన్నారు. సాధారణ కాన్పులకు ప్రాముఖ్యత ఇవ్వాలని సాధారణ కాన్పు యొక్క ప్రాముఖ్యతను ప్రతి గర్భిణీ స్త్రీకి తెలిసేలా అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని త్వరితగతిన గుర్తించి సరైన చికిత్సను (డాట్స్ ద్వారా) అందించినట్లయితే వ్యాధిని ఇతరులకు సోకకుండా నివారించబడిన వారమవుతామని,



అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన పరీక్షల కోసం రక్త నమూనాలను సేకరించి టీ హబ్‌కు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ మహేశ్వర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యారెంటీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

**-రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావ వసంతసురేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సమయంలో పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు ద్వారా ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నారని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పారని, కానీ ఇంకా ఇవ్వడం లేదని, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతు భరోసా యాసంగి పంటకు ఇస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు.

**రైతు భరోసాకు చీకటి రోజు...**

గడిచిన వానకాలం పంట కోతలకు వచ్చిన రైతు భరోసా ఇవ్వలేక పోయారని, రుణమాఫీ ఆగస్టు 15లోపల చేస్తామని సిఎం 40 లక్షల కోట్లు మాఫీ చేశామని, వ్యవసాయ శాఖమంత్రి ఇతర మంత్రులు ఒకరిమాటకు ఒకరికి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నడ్డి విరిచే ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతుందని అన్నారు. దావ వసంత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చావు కబురు చల్లగా చెప్పాడని మూసీకి రూ.లక్షా 50 వేల కోట్లు ఉంటాయి. కానీ రైతులకు రూ.15 వేలు ఇవ్వలేరా అని నిలదీశారు. రైతు పక్షపాతి రేవంత్‌రెడ్డి అని పార్టీ మారిన ఎమ్మెల్యేలు కానీ కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు అడుగడుగున ప్రతి గ్రామంలో నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, ఆయిల్నేని వెంకటేశ్వర్‌రావు, మజాహిర్ రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించిన శ్రీ సూర్యోదయ హైస్కూల్ యాజమాన్యం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



శ్రీ సూర్యోదయ హైస్కూల్ మెట్‌పల్లి పూర్వ విద్యార్థులు డీఎస్సీ 2024లో ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా నియామకమైన గంగుల శివ, తస్లీమాయాలను స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఆవరణలో సన్మానించారు. కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్, డైరెక్టర్ రాజేశ్వర్ గౌడ్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సత్కరించి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యా నేర్పిన ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ - హైదరాబాద్ బస్సును వెంటనే ప్రారంభించాలి

**- మంత్రులను కోరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు**

మల్లాపూర్, ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం హైదరాబాద్‌లో కోరారు. ఈ మేరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లోని నివాసంలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబును సైతం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిఎం ఆఫీస్, సివిల్, ఏరియా వర్క్‌షాప్, ల్యాబ్, సిఎస్‌పి, ఏరియా ఆసుపత్రి వివిధ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన అధికారులు, ఉద్యోగులతో మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించేందుకు జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సందేశాత్మక వీడియోను కమిటీ సభ్యులు ప్రదర్శించారు. అనంతరం మల్టీడిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మద్దీ ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజన్న, డివి రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రవణ్ కుమార్, సారంగపాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులున్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## హిందూ దేవాలయాలపై దాడి చేసిన వారిని శిక్షించాలి


మెట్‌పల్లి, ప్రభాతవార్త:



హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంలో శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్న ఇస్లామిక్ మతోన్మాద ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని తెలంగాణ ఇస్లామిక్ మతోన్మాద శిక్షణ కేంద్రాలను మూసి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం దృష్టికి తమ విన్నపాన్ని తీసుకెళ్లాలని వినతి పత్రం అందించారు. ప్రణాళిక బద్దంగా హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నా.. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదని, కోచింగ్ సెంటర్లు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సుల పేరుతో మతోన్మాదులను రెచ్చగొడుతూ, హిందూ దేవాలయాలను కొల్లగొడుతూ, మన సంస్కృతికి ఎంతో నష్టం చేకూర్చుతున్నారని, హిందూ దేవాలయాల వద్ద పోలీస్ పికెటింగు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, మెట్‌పల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, టౌన్ సెక్రటరీ వేములవాడ రాజశేఖర్, మర్రిగడ్డ శ్రీనివాస్, ముక్క నరేష్, గుండు మోహన్, అరిగెల సత్యనారాయణ, రాంగోపాల్, గుండు ప్రభాకర్, గట్టిడి విజయ్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన గోపిడి రక్షిత ఎంబీబీఎస్ సీటు సాధించగా, అదే గ్రామానికి చెందిన జంగం రంజిత్ డీఎస్సీ లో ఉపాధ్యాయ పోస్టు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని గ్రామంలో శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల రాజుపాల్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, బోగ గంగాధర్, బద్దం రాజేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జోయాలుకాస్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణంలో విరుపాక్షి గార్డెన్‌లో శనివారం జోయల్ క్యాష్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ ముక్క నవీన్, బొడ్ల జగదీష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉటూరి నవీన్‌కుమార్, జోయాలుకాస్ సిబ్బంది ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె, గోపాల్ రావుపల్లె గ్రామాల్లో శనివారం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలంగా కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని రైతులు విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మణ్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాం, ఆరెపల్లి బాలు, లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్, మునిగెల రాజు, మిరల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, అంకిరెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి రావుల రాజిరెడ్డి, కొత్త రవి తదితరులున్నారు.

# ప్రతిభచాటిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జిల్లా స్థాయిలో జరిగిన కళోత్సవంలో ప్రతిభచాటిన విద్యార్థులను శనివారం ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాజశేఖర్ దుర్యోధనుని ఏకపాత్రాభినయంతో చక్కని నటనను ప్రదర్శించి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. కనువిప్పు నాటకం ద్వారా వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్చవద్దని 8వ తరగతి విద్యార్థినిలు రిషిక, తేజస్వినీ, గీతిక సిరి చాలా చక్కని సందేశాన్నిచ్చారు. శాస్త్రీయ నృత్యంలో ఆదిశక్తి అమ్మవారి వేశాధారణతో చక్కని నాట్యం చేసి పలువురిని ఆకట్టుకుంది. సెల్‌ఫోన్ వాడకం మూలంగా జరిగే అనర్థాలను 8వ తరగతి విద్యార్థులు నాటకీకరణ ద్వారా చక్కటి సందేశాన్ని ఇచ్చి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి గెలుపొందాడు. నాటకంలో పాల్గొన్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు ముత్యాల నరేందర్, కాల్వ రాజయ్య మంచి పుస్తకాలతో



పాటు రూ. 500 బహుమానంగా అందించారు. గద్వాలలో జరిగిన క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి రాఘవను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పటువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ర సాముతో సత్తా చాటిన చిన్నారి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన బండి మనోజ్ఞ అనే చిన్నారి జిల్లా కేంద్రంలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కర్ర సాము శిక్షణలో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. శనివారం జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ చేతుల మీదుగా మెమోంటోతోపాటు ప్రశంసా పత్రం అందుకుంది. విద్యార్థులు చదువులతోపాటు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, ధ్యానం, కర్రసాము నేర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కమటం అంజయ్య, చింతోజు భాస్కర్, హార్ట్స్ స్వచ్ఛంద సంస్థతోపాటు మండేపల్లి గ్రామస్తులు సైతం చిన్నారిని అభినందించారు.



# విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన కాంగ్రెస్ యువనేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.





తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు శనివారం ఐడి కార్డులను కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిల భరత్ గౌడ్ తన సొంత ఖర్చులతో అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న ఎల్లయ్య, శ్రీనివాస్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగ్గిళ్ల రాములు, ఎండి. హనీఫ్, జింక ఆనందం, వంగపెల్లి శ్రీనివాస్, కోల శ్రీనివాస్, సుంకటి మహేష్, గుండి పరశురామ్, గుగ్గిళ్ల భరత్, గుగ్గిళ్ల అభిషేక్, గుగ్గిళ్ల హరికృష్ణ, కోల సాయి, రాధా నిఖిల్ తదితరులున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం, గంగదేవిపల్లి గ్రామాలలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్దిదారులకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఇంటివద్దకే వచ్చి సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉట్కూరు సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, కొలగాని జలేందర్, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- సింగల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని సింగల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం కిష్టంపల్లి, కిషన్‌దాస్‌పేట, బొప్పాపూర్‌లో రెండు, కోరుట్లపేట, సింగారం, బండలింగంపల్లిలో రెండు, నారాయణపూర్, రాగట్లపల్లి, పోతిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సింగల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణా రెడ్డి, ఎఎంసి చైర్మన్ ఎస్‌కె. సబేర గౌస్, ఎంపిడిఓ సత్తయ్య, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ రావు, ఎఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు విక్రయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎ గ్రేడ్‌కు 2320 రూపాయలు, బి గ్రేడ్‌కు 2300 రూపాయల మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు దొమ్మటి నర్సయ్య, నేవూరి వెంకట నరసింహారెడ్డి, గంద్ర ప్రభాకర్ రావు, గోగురి ప్రభాకర్ రెడ్డి, కనకట్ల సుధాకర్, ఎఎంసి డైరెక్టర్లు గంట లక్ష్మి బుచ్చ గౌడ్, మెండే శ్రీనివాస్‌తోపాటు నాయకులు, సంఘట సెక్రటరీలు, రైతులున్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తుగా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కొత్తపల్లి బాల్‌రెడ్డిలతో సహకార సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం దివ్యాంగులకి ఉచిత బస్‌పాసుల ను పంపిణీ చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులు ఆర్టీసి ఉచిత బస్ పాసులు వినియోగించుకోవాలని, ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ ఎం. సురేందర్, ఆర్టీసి సిబ్బంది జిఎస్ ఇల్లయ్య, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని వేములవాడ ఎమ్మెల్యు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. శనివారం బ్యాంకర్లతో డిసిసి,డిఎల్ ఆర్‌సి వేమలవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని యువతి,యువకులకు స్వయం ఉపాధి రంగాలలో రుణాలు మంజూరు చేయాలని,ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి బ్యాంకుర్లు కృషి చేయాలని అన్నారు. సామాన్యలకు అవసరమైన చిన్న చిన్న రుణాలు సకాలంలో మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకుర్ల సహకరించాలని అన్నారు.జిల్లాలోని జనాభాకు అనుగుణంగా బ్యాంకులు సంఖ్య ఉందా పరిశీలించాలని ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ చేసే దిశగా జిల్లాలో ఉన్న రుద్రంగి, మల్యాల ,నిజామాబాద్ గ్రామంలో నూతన బ్యాంకులు అవకాశం మేరకు ఏర్పాటు చేయాలని అన్నారు. 3 మాసాలలో జిల్లాలో యువతి యువకులు స్వయం ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూమారు 1000 మందికి రుణాలు అందజేయాలని అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా బ్యాంకర్లు విస్తృతంగా క్యాంపులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించి బ్యాంకు లింకేజి ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు దిశగా జిల్లా గ్రామిణా అభివృద్ధి అధికారి జిల్లా పరిశ్రమ అధికారులు అధికారులు బ్యాంకర్లతో సవన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. పాడి పరిశ్రమల యునిట్ల బ్యాంక లింకేజి రుణాలతో పంపిణి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మొదటి దశలో 619 యూనిట్ల పంపిణి పరిపాలన అనుమతి మంజూరు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, ఆర్‌బిఐఎల్‌డిఓ సాయితేజ, నాబార్డ్ డిడిఎం దీలిప్ చంద్ర, యుబిఐ డిజిఎం ఆపర్ణ, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి





**- అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్**

**- ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల తనిఖీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (ధర్మారం), ప్రభాతవార్త:** ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధర్మారం మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 375లోని ప్రభుత్వ భూమి 23 ఎకరాల 8గుంటల సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఖిలా వనపర్తి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తయిందని, బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో అదనపు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు సూచించారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ధర్మారం తహాశీల్దార్ ఆయుబుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పదోన్నతితో మరింత బాధ్యత

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఎఎస్‌ఐగా పదోన్నతి పొందిన 6గురు అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ వారి కార్యాలయంలో శనివారం అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్‌లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులున్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్‌టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది.శనివారం జిల్లాలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రారంభించారు.అనంతరం విజేతలకు ఎస్పీ అశోక్‌కుమార్ బహుమతులు అందించారు.ఈ క్రికెట్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా ప్రెస్‌టీం నుండి మహేష్,బెస్ట్ బౌలర్‌గా పోలీస్ టీం నుండి ఎస్బీ ఇన్స్పెక్టర్ అలీఖాన్‌కి లభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజిగా ఉండే పోలీసులు,జర్నలిస్టులు కొంతసేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు.ప్రెస్,పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని,ప్రతి సంవత్సరం ఒకసారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆటవిడుపుతో పాటు మంచి టీం స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘునందన్,ఉమ మహేశ్వర్,రంగారెడ్డి,సిఐలు వేణుగోపాల్,కృష్ణరెడ్డి,ఆరీఫ్ అలీఖాన్,ఆర్ఐ వేణు,ఎస్సైలు,పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి ప్లాట్లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలోని గౌడ్స్, పద్మశాలి ప్లాట్లలో కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేసుకున్నారని వాటిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కొరుతూ శనివారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణశ్రీ కి విద్యార్థి జెఏసినాయకుడు బెజ్జంకి డిగంబర్, సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ అరెల్లి కిరణ్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం గౌడ్స్ కు, పద్మశాలీలకు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అదేవిధంగా భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వారిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ప్లాట్లలో అక్రమ మార్గంలో ప్లాట్లు పొందిన వారిని గుర్తించి వాటిని రద్దు చేసి అర్హులైన నిజమైన నిరుపేదలకు కేటాయించాలని వారు కోరారు. దీనిపైన స్పందించిన అదనపు కలెక్టర్ ఈ ప్లాట్లపైన సమగ్ర విచారణ జరిపి అక్రమ మార్గంలో ప్లాట్లు పొందిన వ్యక్తులను గుర్తించి చట్టరీతా్య చర్యలు తీసుకుంటామని హమి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# హైలేవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల భూసేకరణకు 6.96 కోట్లు మంజూరు

**ప్రభుత్వవిప్ వేములవాడ అది శ్రీనివాస్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** వేములవాడ తిప్పాపూర్ వద్ద హైలెవెల్ బ్రిడ్జి భూసేకరణ నిమిత్తం ప్రభుత్యం 6కోట్లు 96 లక్షల నిధులను మంజూరు చేసి కలెక్టర్ ఖాతలో జమ చేయడం జరిగిందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ 2015లో ప్రారంభమైన వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు భూసేకరణ నిధులు కేటాయించకపోవడంతో గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిమని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లగా భూసేకరణ నిమిత్తం 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు జిల్లకలెక్టర్ పిడి ఖాతలో జమ అయ్యామని తెలిపారు. ఈ హైలెవెల్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ప్రభత్వ విప్ అన్నారు.


# వర్షానికి తడిసిన ధాన్యం

**రుద్రంగి, ప్రభాతవార్త:** శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసి ముద్దయ్యింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ఆరబెట్టగా, వర్షానికి తడిసి ముద్దయ్యింది. తడిసిన ధాన్యాన్ని సైతం మద్ధతు ధరకే కొనుగోలు చేయాలని రుద్రంగి మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# పెండింగ్ పనులకు నిధులు విడుదల చేయాలి

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలో గత ప్రభుత్వ సమయంలో పట్టణ ప్రగత కార్యక్రమం, సీఎం సహాయ నిధి నిధుల నుంచి సమీకృత కూరగాయల మార్కెట్లను నిర్మించుటకు నిధులు మంజూరు చేయబడినవి. త ప్రభుత్వ పాలనలో ప్రరంభించబడి పూర్తి కావస్తున్న దశలో నూతన ప్రభుత్వం ఏర్పడినది. అట్టి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు పొందుటకు జిల్లా కలెక్టర్‌ను శాసన సభ్యులు గంగుల కమలాకర్ కోరినారు. పట్టణంలో అత్యంత ఆధునిక కళాభవనం నిర్మించడానికి ఎస్ఆర్ఆర్ కాలేజ్ ప్రాంగణంలో అమృత వర్షిని సాంస్కృతిక కళ్ళా భవనం నిర్మించుటకు సీఎం హామీ నిధుల నంచి, పట్టణ ప్రగతి నిధుల ఉంచి మంజూరు కాబడి పనులు ప్రారంభించబడినవి. కానీ నిధులు లేని కారణంగా పనులను అధికారులు నిలిపివేశారు.అట్టి పనులను వెంటనే ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొవాలని సూచించారు.

# కరీంనగర్ వార్త





## జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంపునకు ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీ జాతీయ సేవాపథకం విభాగంకు చెందిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయస్థాయిలో నిర్వహించబడే అడ్వెంచర్ క్యాంపునకు ఎంపికయ్యారు. ఈ నెల 22 నుంచి 31 వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని అటల్ బిహారి వాజ్పేయి ఇనిస్ట్యూట్ ఆప్ మౌంటనీరింగ్ అండ్ ఎలైట్ స్పోర్ట్స్ ధర్మశాలలో ఈ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించబతుంది. ఈ అడ్వెంచర్ క్యాంపునకు కంటిన్జెంట్ టీడర్‌గా ఎస్ఆర్ఆర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పడాల తిరుపతి వ్యవహరిస్తున్నారు. ఈ అడ్వెంచర్ క్యాంపుకు ఎంపికైన వాలంటీర్లను శాతవాహన యూనివర్సిటీ రిజిష్టర్ ప్రొఫెసర్ వరప్రసాద్, శాతవాహన యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కంయు తిరుపతి, డాక్టర్ రాజేశం, డాక్టర్, అర్జున్, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి వెలిచాల జగపతిరావు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** పేదల పెన్నిధిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతిరావు చిరస్థాయిలోల నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొర్పొరేటర్లు, రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రంమలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి.వహజుద్దీన్, తిరుపతి గౌడ్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు సరిళ్ల ప్రసాద్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కల్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాశ్, ఆకుల నర్మదా నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమా గౌడ్, హర్ష కిరన్మాయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, కొండ పరశురామ్ గౌడ్, గుమ్మడి రమేష్, తడకపల్లి రవీందర్, గొట్టిముక్కల బ్రహ్మాచారి, సంకినేని రానప్రతాప్, కందుల సాగర్ తదితరుల పాల్గొన్నారు.

## తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం నూతన కమిటీని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి శనివారం కరీనంగర్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన నియామకాలను అందజేశారు. యూత్ విభాగం అధ్యక్షుడిగా గంకిడి శ్రీకాంత్ రెడ్డి, పధ్రాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షడిగా కర్ర అశోక్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడిగా కాంతాల ప్రశాంత్ రెడ్డిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షడు ఏనుగు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, రాష్ట్ర రెడ్డి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవిరెడ్డి, స్వప్నారెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, కార్యనిర్వాహక అధక్ష్యలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షుడు కర్ర అనిల్ కుమార్ రెడ్డి, ఏలూరు సంతోష్ రెడ్డి,, జిల్లా అధ్యక్షుడు మంచి సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు అవగాహన సదస్సు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం రోజున పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘ చిగురుమామిడి శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 2018 నవంబర్ 1వ తేదీ నుండి 31 అక్టోబర్ 2024 వరకు వారికి ఉన్న సర్వీసులో కనీసం మూడు సంవత్సరాలు పనిచేసిన వారికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయటానికి, ఓటర్‌గా నమోదు చేసుకోవటానికి అర్హులని బాల్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సంఘ బలపరిచిన అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లినాథశాస్త్రి, లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి

### - సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఒకే దేశం, ఒకే ఎన్నిక అంటూ మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిపాదనలను వ్యతిరేకించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ఎరవెల్లి ముత్యం రావు అధ్యక్షతన గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్, రాష్ట్ర శాసన సభ్యులు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో (జమిలి) ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర క్యాబినేట్ ఇటీవల ఆమోదించిందని తెలిపారు. మాజీ రాష్ట్రపతి నాయకత్వం వహించిన ఎన్డీఎ ప్రభుత్వ మద్ధతుదారులతో కూడి మానన పుత్రిక ఒకే నాయకుడి సారథ్యంలో ఉండే ఏకీకృత ఏర్పాటు చేయాలని, ఒకేద దేశం, ఒకే మతం, ఒకే బాష, ఒకే సంస్కృతి, ఒకే నాయకుడు అన్న నినాదానికి ఇది కొనుసాగింపు పాత్రమేనని, ఇది బిజెపి ఫాసిస్ట్ ధృక్పథాన్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక, సమాక్య వ్యతిరేకమైన ఈ ప్రతిపాదనను భారత దేశ ప్రజానీకమంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యవర్గ సభ్యులు ఎ.ముత్యం రావు, ఎ.మహేశ్వరీ, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు మండే శ్రీనివాస్, ఎన్.శంకర్, రవీందర్ తదితరులున్నారు.




## ఆదివాసి టీచర్ గంగను వెంటనే విడుదల చేయాలి

### - పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మూలవాసి బచావో మంచ్ కార్యకర్త గంగను బీజాపూర్ జిల్లా పామేడులో పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారని, వెంటనే ఆమెను విడుదల చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు డిమాండ్ చేశారు. మద్వి గంగను పామేడులో పోలీసులు పట్టుకోవడం జరిగిందని, అక్కడ పని చేస్తున్న వృద్ధాప్య సంస్థలో మాద్వి గంగ టీచర్‌గా పని చేస్తుందని, ఆ సంస్థ తరుపున జిలేర్ గండ గ్రామంలో పిల్లలకు చదువు చెప్పే గంగ అవసరమైన సామాను తీసుకు రావడానికి పామేడు వెళ్లగా అక్కడ పోలీసులు పట్టుకున్నారని, బీజాపూర్ జిల్లా కేత్వలి పోలీస స్టేషన్ నుంచి తీనుకొని వచ్చారని, అక్కడ గంగను పోలీసులు విచారిస్తున్నారని తెలిసిందని తెలిపారు. ఇప్పటి వరకు గంగ అరెస్టను చూపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారని, ఆమెకు ఎలాంటి ప్రాణ హానీ తలపెట్టకుండా వెంటనే న్యాయస్థానంలో ప్రవేశ పెట్టాలని, ఆమెపై కేసులు లేకుంటే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మాక్ పోలింగ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్యం, ఎన్నికలు అవగాహన నిమిత్తం విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం విలువలు, నైతికత, నవ సమాజ నిర్మాణంలో ఓటర్ బాధ్యత ప్రత్యక్ష అనుభూతి చెందిన ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించిన విద్యార్థులు అనుభూతి పొందారు. వాస్తవంగా ప్రజలచే ఎన్నుకోబడే నాయకుడు ఎన్నికల్లో ఎన్నో అనుచిత ప్రవర్తనలు, డబ్బు, మద్యం, వస్తువులు పంపిణీ జరుగుతుంది. దానికి భిన్నంగా పాఠశాలలో పాల్గొన్న ఓటర్లు జాతి, కుల, మత, లింగ, వివక్ష లేకుండా తనకు నచ్చిన నాయకున్ని ఎంపిక విషయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయడం జరిగింది. ఇలాంటి మాక్ పోలింగ్ నిర్వహణ ద్వారా విద్యార్థులకు చిన్నతనంలోనే ఎన్నిక విధానం నాయకత్వ లక్షణాలు నిస్వార్థ సేవ అందించాలనే భావన నెలకొంటుందని, దీనిని నిర్వహించిన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పుల్లూరి చంద్రశేఖర్, వెంకట రెడ్డి లను ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, సంతోష్, రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, శ్రీనివాస్, స్వామి, లక్ష్మి, వనజ, సమ్మయ్య, సంపత్, జ్యోతి, శైలజ, పద్మ, ప్రభాకర్, ప్రేమలత, శ్రీనివాస్ రావు, త్రివేణి, వరదరాజులు, తిరుమల, మీనాక్షి, ఎల్లయ్య, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం



**చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం**
**- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కొనరావుపేట, ప్రభాతవార్త:**
చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కొనరావుపేట మండలం రామన్నపేట, ధర్మారం గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధర పొందాలని అన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్‌పై తొలి సంతకం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోళ్లు ఆలస్యమయ్యాయని, దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ప్రస్తుతం సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుదని తెలిపారు. రైతులకు మేలు కలిగే కార్యక్రమాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని చేపడుతామని అన్నారు. రైతు భరోసా త్వరలోనే ఇస్తామని, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణ మాఫీలో భాగంగా సుమారు 18వేల కోట్ల రూపాయలను 22లక్షల మంది ఖాతాల్లోకి జమా చేయడం జరిగిందని, సాంకేతిక సమస్యల వల్ల కొందరిరైతుల ఖాతాల్లో జమా కాలేదని, అవి కూడా త్వరలోనే జమా చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మంగళపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక సుద్దాల క్రాస్ రోడ్డు నుంచి మంగళపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణానికి కోటి 30లక్షలు, మల్కాపేటలో ఆర్అండ్‌బి రోడ్డు నుంచి రామాలయానికి సిసి రోడ్డు నిర్మాణానికి రూ.90లక్షల నిధులు మంజూరు చేశామని అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, అయినా ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని ఎక్కడా కూడా ఆపకుండా ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు రాంమోహన్ రావు, బండ నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ మహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, గొట్టె రుక్మిణి, సింగల్ విండో డైరెక్టర్లు నాగిరెడ్డి, సత్యనారాయణ రావు, బోయిన దేవరాజు, రాస రవి తదితరులున్నారు.

## నిరుపేదలకు వరం సిఎం సహాయ నిధి

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



నిరుపేదలకు వరం సిఎం సహాయ నిధి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ అన్నారు. కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, మల్కాపేటలో సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. నిమ్మపల్లి గ్రామానికి చెందిన మ్యాదరి శివ సాగర్ 16500 రూపాయిలు, దాసరి బాలవ్వ 36వేలు, అనుముల మమత 23వేలు, అనుముల శ్రీనివాస్ 47500 రూపాయలు, పెంతల మమత 13వేలు చొప్పున చెక్కులు మంజూరు అయ్యాయి. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బొర్రా రవీందర్, గ్రామ ఉపాధ్యక్షులు కార్ల రాజేష్, దర్ర రవి, అజీమ్ పాషా, మనుక సత్యం, బండ సత్తయ్య, నాగండ్ల భూమేష్, ఎదురుగట్ల అంజయ్య గౌడ్, కుంట వెంకన్న, పాకాల వినయ్ గౌడ్, జంగిటి శ్రీను, బోయిని రమేష్, గౌరు బక్కన్న, అనుముల అంజయ్య, మనోజ్, తిరుపతి, జాన్, మహేందర్, ప్రభాకర్, రాములు, లింబయ్య లవన్ తదితరులున్నారు.

## రాజన్న నిత్యాన్నదాన సత్రంకు రూ.56వేల విరాళం

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన సత్రంకు వేములవాడ వాస్తవ్యులు ఆర్.అలేఖ్య తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా మొదటి నెల వేతనం 56వేల రూపాయల చెక్కును విరాళం అందజేశారు. ఈ మేరకు శనివారం ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డికి ఈవో కార్యాలయంలోచెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అలేఖ్య భర్త ఆశిష్ కుమార్‌తోపాటు తల్లిదండ్రులున్నారు.



# హుజూరాబాద్ వార్త

## కొట్టుకుపోయిన రోడ్ల స్థానంలో మొరం పోసి మరమ్మత్తులు చేపట్టండి

**-- మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం నుంచి విలాసాగర్ కు వెళ్ళే రెండు గ్రామాల మధ్యలో ఉన్న రోడ్డు ఏదైతే ఉందో గత వానకాలంలో కల్వర్టు సమీపాన మట్టికొట్టుకుపోవడం వల్ల రోడ్డు పక్కన పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులకు, మరి పెద్ద వాహనాలకు ప్రమాదకరంగా ఏర్పడింది. అధికార యంత్రాంగం మేల్కొని ప్రమాదాలు జరగకముందే ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న రోడ్లను మొరంతో నింపి మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగానికి, బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ పక్షాన, ప్రజల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ కమిటీలతో ఎవరికి న్యాయం జరిగేనో...!!!

**-- మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అజ్జు**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల ఎంపిక కోసం ఆయా పార్టీ గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు చేస్తే ప్రయోజనం కంటే ప్రజలకు నష్టాలు జరిగే అవకాశం ఉందని బోయినిపల్లి మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అజ్జు అన్నారు. శనివారం ఆయన బోయినిపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ... ప్రభుత్వం దగ్గర రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సర్వే రిపోర్ట్‌ల ఆధారంగా గ్రామ సభలు, వార్డు సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయవచ్చు కదా అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ కమిటీల సభ్యుల ద్వారా తీసుకునే నిర్ణయాల వల్ల నిజమైన అర్హులను ఎంపిక చేయవచ్చు కదా అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ కమిటీల సభ్యుల ద్వారా తీసుకునే నిర్ణయాల వల్ల నిజమైన అర్హులను గుర్తించడంలో విఫలమైతే దీనికి బాధ్యులు ఎవరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక కంటే గ్రామ సభల ద్వారానే ఎంపిక చేస్తే అర్హులైన ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



## మైనారిటీ కళాశాలలో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ మైనారిటీ సంక్షేమ కళాశాలలో పలు పోస్టుల భర్తీకి శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వేములవాడ మైనారిటీ సంక్షేమ కళాశాలలో టిజిటి ఇంగ్లీష్, జిఎఫ్‌సి పోస్టులు ఖాళీగా ఉండగా, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. మెరిట్ ఆధారంగా టిజిటి ఇంగ్లీష్ ఒక పోస్టుకు గాను ఆరుగిరిని, జిఎఫ్‌సి పోస్టుకు గాను నలుగురిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా, తొమ్మిది మంది హాజరయ్యారు. ఇక్కడ మైనారిటీ సంక్షేమ విద్యా సంస్థల ఇన్‌ఛార్జి రాధాభాయి, ఓఎస్‌డి సర్వర్ మియా, వేములవాడ మైనారిటీ సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఆర్ఎల్‌సి రాజేందర్ తదితరులున్నారు.

# ప్రతీ ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరం

**- అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాస రావు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రతీ ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరమని అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాస రావు అన్నారు. యైటింక్లయిన్ కాలనీలోని సిఈఆర్ క్లబ్‌లో శనివారం గోదావరిఖని మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాస రావు హాజరై, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పందన హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యార్థి దశలో క్రమ శిక్షణతో మెలిగి, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, స్కూల్‌కు, సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థినీలకు సమస్యలుంటే షీ టీం, డయల్ 100కి కాల్ చేసి తెలియజేయాలని అన్నారు. అనంతరం జడ్జి అడిగిన పలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అహ్మదుల్లా, స్పందన స్కూల్ కరస్పాండెంట్ పాశం ఓదెలు, సీనియర్ న్యాయవాదులు కె.సదన్ కుమార్, గుడికందుల భూమయ్య, జూనియర్ న్యాయవాదులు పి.చరణ్ రెడ్డి, వి.శ్రవణ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్బు కేశవ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ ఆర్.రవీందర్ రావు, సిఈఆర్ క్లబ్ సెక్రటరీ పి.రమేష్, సోషల్ వర్కర్ మిట్టపల్లి శంకర్ తదితరులున్నారు.

# మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లాలపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు గుర్రం మల్లారెడ్డి కుటుంబాన్ని శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చిన్నవయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని కంటతడి పెట్టారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,కల్లెం శ్రీని వాస్‌రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి,బాసంపెల్లి రాజేశం, రవీందర్‌రెడ్డి,మల్లేశం,చిగుర్ల జగన్, బసంపల్లి వినోద్,నేతరి పోచయ్య, బాపయ్యలు ఉన్నారు.



# అభివృద్ధి దాత ఎమ్మెల్యేకు పాలాభిషేకం

**- ఎమ్మెల్యే విజయ రమణరావుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం రూపునారాయణ పేట గ్రామంలో శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. రూపు నారాయణ పేట నుండి ఇందుర్తి వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ రమణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓదెల మండలంలోని రూపు నారాయణ పేట గ్రామం నుండి ఇందుర్తి గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు కు కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావుకు పాలాభిషేకం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన నాయకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో రూపు నారాయణ పేట, గొల్లపల్లి, ఇందుర్తి గ్రామాలనే కాకుండా మండలంలోని మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసి బాహ్య ప్రపంచానికి తెలుపటానికి అభివృద్ధి దాత విజయ రమణ రావు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, పలు గ్రామాలకు లింకు రోడ్లు చేస్తేనే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అదే విధంగా మారుమూల గ్రామాల అభివృద్ధి లో భాగంగా ఈ లింక్ రోడ్డుకు రెండు కోట్ల మంజూరు చేసి తారు రోడ్డుకు కృషి చేసిన అభివృద్ధి దాత విజ్ఞన్నకు మరోకసారి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచులు అంకం రమేష్, పడాల రాజు, జక్కుల వెంకటస్వామి, మాజీ ఎంపిటిసిలు నీర్ల శ్రీనివాస్, రాగిడి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ రాపర్తి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రజనీకాంత్, కట్కూరి సమ్మిరెడ్డి, కంకణాల భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, ఇటుక బట్టి సదానందం, జిల్లా రవి, ఆరెల్లి కృష్ణ, ఆరెల్లి వెంకటేష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. క్రీడలతో రోజూ వారి జీవితంలో నూతన ఉత్తేజం పెంపొందుతుందని తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని, అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందని, యువత చెడు మార్గాలు పట్టకుండా క్రీడా రంగంలో నైపుణ్యం సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నా రు. నాల్గవ వార్డు కౌన్సెలర్‌గా స్వర్గీ య కొంతం శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో యువకులు ముందుం డాలని, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆయన ఆత్మకు నిజమైన శాంతి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వహకులున్నారు.



## కాలువలు తీయించిన కాంగ్రెస్ నాయకుడు

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

గూడూరు శివారు వడ్డెరగూడెంలో డ్రైనేజీ నీరు రోడ్డుమీదికి రాకుండా సక్రమంగా వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకుడు కాలువలు తీయించిన సంఘటన శనివారం జరిగింది. వర్షాకాలం వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు కూడా రోడ్డుపైకి చేరి ఇబ్బందికరంగా మారుతున్నదని వడ్డెరిగూడెం వాసులు దృష్టికి తెచ్చిన నేపథ్యంలో గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు సానుకూలంగా స్పందించారు. జెసిబి సాయంతో రోడ్డు పక్కన కాలువ తీయించారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## సిఎంను కలిసిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంతటి అన్నయ్య గౌడ్‌ను నియమించినందుకు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఎంను ఘనంగా సన్మానించారు. సిఎంను కలిసిన వారిలో మినుపాల ప్రకాష్ రావు, సంతోష్ రావు, ఊట్ల వరప్రసాద్, నగునూరి అశోక్, అంతటి సాగర్ గౌడ్ తదితరులున్నారు.

## స్వయం ఉపాధి, రక్షణపై ట్రాన్స్ జెండర్లకు అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



స్వయం ఉపాధి, రక్షణ, విద్య, ఆరోగ్య, గృహ సంబంధిత అంశాలపై జిల్లా సంక్షేమ కార్యాలయంలో ట్రాన్స్ జెండర్లకు జిల్లా సంక్షేమాధికారి ఎన్.వేణుగోపాల్, జిల్లా పర్యవేక్షకులు కె.రాజయ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిడిపిఓ ఆర్.అలేఖ్య, పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ కె.అనిల్ కుమార్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ కౌన్సెలర్ సిహెచ్.సమత, ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు కామేశ్వరీ, కావ్య, సాలోని, లాస్య, అలకనంద, ధరణి దుర్గా తదితరులున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యాని కేతన్ విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో శనివారం సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ తిరునగరి శ్రీహరిచే మోటివేషన్ కల్పిం చారు. ఈ కార్యక్రమాన్ని గాయ త్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారం భించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ తిరునగరి శ్రీహరి విద్యార్థినీ, విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి, వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే పిల్లలు ఎలాంటి ప్రవర్తన అలవరచుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలతో ఎలా ప్రవర్తించాలి, భవిష్యత్‌లో ఉన్న శిఖరాలను చేరుకోవాలంటే పిల్లల్లో ఉండాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియోద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.




# విదేశాలలో తెలుగు సాంస్కృతులను కాపాడుతున్న ప్రవాస భారతీయులు

– తెలంగాణ పండగలను జరుపుకుంటున్న తెలుగు వారు

**చొప్పదండి ప్రభాతవార్త:** విదేశాలలో మన తెలుగువారు మన సాంస్కృతులను సంప్రదాయాలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్ర గొప్ప తనాన్ని పండగల విశిష్టతను చాటి చెపుతూ మన పండగలకు గుర్తింపునిస్తున్నారు. అమెరికా లాంటి దేశాలతో పాటు దుబాయ్, ఒమన్, తదితర దేశాలలో స్థిరపడ్డ వారు మన తెలంగాణ సాంప్రదాయాలను వారి ప్రాంతంలో నిర్వహించుకుంటూ మన గొప్పతనాన్ని చాటుతున్నారు. వారంతా ఒక సంఘముగా ఏర్పాటు చేసుకుని మన తెలంగాణలో జరిగే బతుకమ్మ, దీపావళి లాంటి పండుగలను ఆ ప్రాంతాలలో నిర్వహించు కుంటూ మన సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. ఈ మేరకు అమేరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని బెకర్స్ ఫీల్డ్ నగరంలో తెలంగాణాకు చెందిన తెలుగువారు బతుకమ్మ, దసరా వేడుకలను బెకర్స్ ఫీల్డ్ హిందూ దేవాలయాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. హిందూ దేవాలయ కార్యదర్శి ఇప్పనపల్లి వేణుగోపాల్ ఆద్వర్యంలో ఈ బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్జున్, సంగీతరెడ్డి హిందూ సంప్రదాయ బద్దంగా భక్తులకు బోజన ఏర్పాట్లను నిర్వహించారు. మనం తెలంగాణ ప్రాంతంలో నిర్వహించుకుంటున్నట్లే వారు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవరోజు నానాబియ్యంబతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతు కమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయబతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల



బతుకమ్మలను పెర్చి బతుకమ్మఆటను ఆడారు. అమేరికాలోని తెలుగు ఆడ పడుచులు తెలంగాణ సంప్రదాయబద్దంగా తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసుకుని బతుకమ్మలను దుర్గదేవి దేవాలయంలో ఉంచి వేద మంత్రాలతో బతుకమ్మఆటను నిర్వహించుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మన తెలంగాణ సాంస్కృతిని విదేశాలలో చాటి చెప్పారు. అనంతరం వాటర్ టబ్బులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. బేకర్స్ ఫీల్డ్ చరిత్రలోనే తెలుగువారు అందరూ ఏకమై ఘనంగా ఈ పండగను జరుపుకోవడం అనందంగా ఉందని పలువురు అనందాన్ని వ్యక్తం చేశారు. ఏర్పాట్లను నిర్వహించిన ఇప్పనపల్లి వేణుగోపాల్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు

క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను దండించవద్దు

పోచంపల్లి మోడల్ స్కూల్‌లో విచారణ

జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు

**మానకొండూర్, ప్రభాతవార్త :** పోచంపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థి ఆదిత్యపై విచక్షణ రహితంగా చెంపలపై దాడి చేసిన ఉపాధ్యాయులపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్ధన్‌రావు అన్నారు. మండల పరిధిలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆదిత్య అనే విద్యార్థిని క్రమశిక్షణ పేరుతో శుక్రవారం ఇద్దరు ఉపాధ్యాయులు చితకబాదిన సంఘటనపై శనివారం ఎంఈఓ మధుసూదనాచారి, డిఈవో జనార్ధన్‌రావు పాఠశాలలో విచారణ చేపట్టారు. ముందు పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుల ప్రవర్తన తీరు సరిగా లేదని క్రమశిక్షణ పేరుతో మా పిల్లలను చెంపలపై, చెవులపై, తలపై చేతులతో బలంగా విచక్షణారహితంగా బాధడమే కాకుండా, బాలికలను 50గుంజీలు తీసే వరకు విడిచిపెట్టడం లేదని పలువురు విద్యార్థుల తల్లితదండ్రులు డీఈఓకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయులు ప్రవర్తించే తీరుపై భయాందోళనకు గురై మాపిల్లలు పాఠశాలకు రావాలంటేనే జంకుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షించడానికి వేరే చోటు లేనట్టు తలపై, చెవులపై, చెంపలపై కొట్టడం ఏంటని పలువురు తల్లిదండ్రులు ఆరోపించారు. ఇలాంటివి సంఘనలు పున:రావృతం కాకుండా చేడాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ జనార్ధన్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల పట్ల ఉపాధ్యాయుల ప్రవర్తన సరిగా లేకపోవడం బాధాకరమన్నారు. ఆదిత్యను చితకబాదిన సంఘటన కలిచివేసిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స



పొందుతున్న విద్యార్థి ఆదిత్యను వారి తల్లిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగిందని, ప్రస్థుతం ఆదిత్య ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రవర్తించే తీరుపై ఆరా తీసినట్లు తెలిపారు. తదుపరి విచారణ అనంతరం సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు ఇకపై మళ్లీ పున:రావృతం కాకుండా ఉండేందుకు విద్యార్థులలో ఏమైనా లోటుపాట్లు ఉంటే ప్రత్యక్ష చర్యలు లేకుండా మంచి మాటలతో అవగాహన కల్పించి సరైన దారిలో నడిచేలా క్రమశిక్షణ నేర్పిస్తూ పాఠశాలల కాంప్లెక్స్ ప్రిన్సిపాల్‌కు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎంఈఓలు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో పాటు తాను స్వయంగా పాఠశాలలను పర్యవేక్షణ చేయడం జరుగుందని డీఈఓ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఎప్పకప్పుడు గమనించాలన్నారు. బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిక్షణం కంటికి రెప్పలా కాపాడుకున్నప్పుడే భవిష్యత్తులో మంచి ప్రయోజకులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాఉలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళిత ప్రొఫెసర్‌కు వైస్ చాన్సలర్‌గా అవకాశం

ఫలించిన దళితుల సుదీర్ఘ నిరీక్షణ

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఎట్టకేలకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్ ఎం.కుమార్ వైస్‌ఛాన్సలర్ నియామకం కావడంతో సంతోషకర పరిణామమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఓప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 107సంవత్సరాల చరిత్రలో దళితులు నోచుకోలేని వీసీ పదవి ఇప్పుడు దక్కిందని, దీంతో దళితుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదంతో ప్రభుత్వం వైస్‌ఛాన్సలర్లను నియమించిందని, అందులో ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.కుమార్ వీసీగా నియామకం కావడం హర్షనీయమని, ఇది దళిత జాతికి దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. సుదీర్ఘ కాలంగా నోచుకోని వీసీ పదవి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాం లో దక్కడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. వీసీగా కుమార్ నియామకానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్‌కు, నియమించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**మానకొండూర్, ప్రభాతవార్త :** పోచంపల్లి ఆదర్శ పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లి ఎడ్ల లావణ్య శనివారం మానకొండూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల ఆదిత్య అనే విద్యార్థిపై పోచంపల్లి ఆదర్శ పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యా యులు క్రమశిక్షణ పేరుతో విద్యార్థి చెంపలపై, తలభాగంపై విచక్షణ రహితంగా కొట్టడంతో విద్యార్థి అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయులో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. తన కొడుకుపై దాడిచేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఆదిత్య తల్లి లావణ్య ఫిర్యాదు చేశారు.

# అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని పరామర్శించిన కనకం వంశీ


చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రెవెల్లి గ్రామానికి చెందిన కొత్తూరి మల్లేశం అనారోగ్యంతో ఉండడంతో దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు కనకం వంశీ, జిల్లా ఇంచార్జీ రేణిగుంట బాపురాజు పారిశ్రామిక వేత్త గర్రం నాగరాజు గౌడ్ తదితరులు పరమార్శించారు. దళిత కుటుంబానికి చెందిన కొత్తూరి మల్లేశం వెల్డింగ్ పని చేస్తూ గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాదపడుతుండగా ఆయనను పరామర్శించారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిపూర్ మాజీ సర్పంచ్ ముచ్చంతల నరేందర్ రెడ్డి, తెలంగాణ రెడ్డి సంఘం నాయకులు పుల్యాల కార్తిక్ రెడ్డి, దళిత యువజన సంఘం నాయకులు కల్లెం సాయిక్రిష్ణ, కాంగ్రెస్ నియోజక వర్గ సీనియర్ నాయకులు గాజ అంజయ్య పటేల్, దళిత యువత నాయకులు మిర్యాల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలిచాల ద్వితీయ వర్ధంతి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వెలిచాల జగపతిరావు ద్వితీయ వర్ధంతి వేడుకలు కరీంనగర్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నుస్తూలాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మన పల్లి శ్రీనివాసరావు హజరై జగపతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళు అర్పించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# విద్యార్దులకు టై,బెల్టుల పంపిణి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

విద్యార్దులకు పట్టుదల ఉంటే సాదించలేనిది ఏది ఏదని ఎమ్మెల్సీ అభ్యర్ది సర్దార్ రవిందర్ సింగ్ అన్నారు. మండలంలోని మన్నెంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు మన్నెంపల్లి మాజీఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆద్వర్యంలో విద్యార్దులకు టై, బెల్టులు, బ్యాడ్జీలు వితరణ చేయగా ఎమ్మెల్సీ అభ్యర్ది సర్దార్ రవిందర్ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులకు పట్టుదల ఉంటే సాదించలేనిది ఏది లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యఅందిస్తారని అన్నారు. పదవ తరగతిలో 9,10 జీపిఏ సాదించిన విద్యార్దులకు ఉచిత విద్య అందిస్తానని హామీ యిచ్చారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం అనిల్ గౌడ్, హెచ్ ఎం మోహన్‌రావు, రావుల శ్రీనివాస్, మంజుల, సిరికొండ శ్యామల, సుదగోని సదయ్య, పారనంది సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలి

- ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన విప్

రుద్రంగి, ప్రభాతవార్త.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధర పొందాలని అన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్‌పై తొలి సంతకం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోళ్లు అలస్యమ య్యాయని, దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ప్రస్తుతం సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు మేలు కలిగే కార్యక్రమాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని చేపడుతామని అన్నారు. రైతు భరోసా త్వరలోనే ఇస్తామని, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణ మాఫీలో భాగంగా సుమారు 18వేల కోట్ల రూపాయలను 22లక్షల మంది ఖాతాల్లోకి జమా చేయడం జరిగిందని, సాంకేతిక సమస్యల వల్ల కొందరిరైతుల ఖాతాల్లో జమా కాలేదని, అవి కూడా త్వరలోనే జమా చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి, వారికి 31వేల కోట్ల ద్వారా రుణ మాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తావించారు. 6లక్షల 80వేల విలువ గల 17 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, పిఏసిఎస్ డైరెక్టర్ కేసి రెడ్డి నర్సరెడ్డి, మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని, నాయకులు చెలుకల తిరుపతి, సామ మోహన్ రెడ్డి, కొమురె శంకర్, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం స్వామి, గండి నారాయణ, దాసరి గంగారాజం, లచ్చిరెడ్డి, యాదయ్య, గంగాధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.





# వేములవాడ వార్త

## నిన్న మాట ఇచ్చాడు... నేడు నెరవేర్చాడు

- మోడల్ స్కూల్ బోర్‌కు మోటార్ పంపించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



నిన్న మాట ఇచ్చి... నేడు నెరవేర్చుకున్నాడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. కొనరావుపేట మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేసిన సమయంలో పాఠశాల విద్యార్థులకు తమకు నీటి సౌకర్యం సరిగా లేదని, బోరు బావిలోమోటార్ లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం మాట ఇచ్చి, శనివారం మోడల్ స్కూల్ బోరు బావికి మోటార్ పంపించి విద్యార్థు సమస్యను పరిష్కరించారు. ఇచ్చిన మాటను వెంటనే నెరవేర్చినందుకు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సంతోషం, హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో నియంతృత్వ ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతుగా వెళ్లిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలన కొనసాగుతుందని, దీంతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేకనే మద్దతుగా నిలుస్తున్న బిజెపి ప్రజాప్రతినిధులను, నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## సనాతన హిందూ ధర్మాన్ని రక్షించాలి

-- విహెచ్‌పి డిమాండ్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుంచి హిందూ దేవి, దేవతల ఆలయాల పై, పండుగల పై తీవ్రవాదులు దాడులు చేయడం వల్ల హిందూ మనోభావాలు దెబ్బతింటున్నాయి. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకోని హిందువుల ఆలయాలను, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని డిప్యూటీ తహశీల్దార్ కు విశ్వహిందూ పరిషత్ వేములవాడ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాముల గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, హరీష్, కొమురవెల్లి వికాస్, ఆదేపు శ్రీనివాస్, రాజేందర్, అందెస్ శ్రీనివాస్, నాంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ గా బొడ్డు రాములు ఎన్నిక

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంనకు కళాకారుల విభాగం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంనకు ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, కళా సంస్థల న్యాయ సలహాదారులు నేరెళ్ళ తిరుమల గౌడ్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటి సభ్యులు బొజ్జ కనకయ్య, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొల్ల కొమురయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు వడాల సత్యనారాయణ, జిల్లా సమైక్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ గా బొడ్డు రాములు ఎన్నిక నియామక పత్రం అందజేశారు. వీరి పదవి కాలం పరిమితి 3 సంవత్సరాల వరకు కొనసాగుతుందని తెలిపారు. కళాకారులందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. బొడ్డు రాములు మాట్లాడుతూ.... నేను చేస్తున్న కళా సేవలను గుర్తించి నాకు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ పదవికి ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు, కళాకారుల విభాగం రాష్ట్ర కమిటి యెల్ల పోశెట్టి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రాజేశం, కనపర్తి హనుమాండ్లు, బుర్రి శంకయ్య, మొగిలోజి లక్ష్మీరాజం, చిలుముల రమేష్, వివిధ మండలాల అధ్యక్షులతో మహిళా కళాకారులు, కళాకారులు 100 మంది పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణానికి ప్రభుత్వం 80లక్షల నిధులు మంజూరు చేయగా, ఇందుకు కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి మూడపల్లి గ్రామ ప్రజలు శనివారం పాలాభిషేకం చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయతీ శాఖ మంత్రి సీతక్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంటి ఏసుదాసు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నో సార్లు అప్పటి ఎమ్మెల్యే రమేష్‌బాబుకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ఫలితం దక్కలేదని అన్నారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లగా, సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, సింగల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, బాణాల రవీందర్ రెడ్డి, నీరటి ప్రసాద్, వట్టిమల్ల రవి, సిరిగిరి కాంతా రావు, గుజ్జుల నరేష్, పెంట శ్రీకాంత్, బద్దం భాస్కర్ రెడ్డి, మడిపల్లి నారాయణ తదితరులున్నారు.



## రాజన్న నిత్యాన్నదాన సత్రంకు రూ. 56వేల విరాళం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాజన్న భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన సత్రంనకు వేములవాడ వాస్తవ్యులు ఆర్. ఆలేఖ్య తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా మొదటి నెల వేతన రూ. 56వేల చెక్కును ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డికి శనివారం ఈవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేఖ్య తన భర్త అశిష్ కుమార్ తో పాటుగా తల్లి దండ్రులు ఉన్నారు.



# మంథని ప్రాంతంలో మత్సకారులకు అన్యాయం జరిగితే సహించం

**- మంత్రి హెచ్చరించిన పట్టించుకోని కాంట్రాక్టర్**
**- మత్సపారిశ్రామి సంఘం జిల్లా డైరక్టర్ క్రాంతి**

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలోని మత్స కారులకు ఏలాంటి అన్యాయం జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్యాయం జరిగిప సహించేది లేదని మత్స పారిశ్రామిక జిల్లా డైరక్టర్, మంథని అధ్యక్షుడు పోతరవేణి క్రాంతి కుమార్ అన్నారు. శనివారం ఆయన మంథనికి చేపపిల్లలను పంపిణీ చేసే వాహనంలోని చేపపిల్లలు నాసిరకమైనవిగా ఆయన భావించారు. సందర భంగా ఆయన మాట్లా డుతూ గత కొన్ని రోజుల క్రితం మంథని పట్టణంలోని తమ్మి చెరువులో చేపల పంపిణీ కార్యక్రమంలో మత్స శాఖ అధికారులు పాల్గొని చేపపిల్లల పంపిణీ నిర్విఘ్నంగా కొనసాగిం చాలని గుత్తేదారునికి ఆదేశించిన గుత్తేదారు తన పద్ధతిని మార్చుకోవటం లేదన్నారు. ఈవిషయంపై స్తానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెల్లటం జరిగిందన్నారు. కాని నేడు గుత్తేదారు పంపించిన చేపపిల్లల సీడ్ నాసిరకంగా ఉందని ఇలాంటి నాసిరకం సీడ్



మత్స కారులకు ఇవ్వటంతో వారు తీవ్రంగా నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. నాసిరకం చేపపిల్లలను సరఫరా చేస్తున్న గుతే_దారునిపైన త్వరలో ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

# ప్రజలను వంచిస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు

**- నేడు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు**
**- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను వంచిస్తుందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రైతులకు ఇవ్వాల్సి న వర్షాకాల రైతు భరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా



నేడు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చిన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎకరానికి 15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును నిరసనల ద్వారా ఎండ గట్టాలని కోరారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన స్వాగతం

**- గర్రెపల్లి నుంచి సుల్తానాబాద్ వరకు బైక్ ర్యాలీ**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమై శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి వద్ద నుంచి సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో అన్నయ్య గౌడ్‌కు స్వాగతం పలికారు. సుల్తానాబాద్ రాగానే స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మినుపాల ప్రకాష్ రావుతో కలిసి పూలమాలలు వేశారు. అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్నయ్య గౌడ్ అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సన్మానించారు.

## విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 2 నుంచి 15 వరకు అంతర్గాం మండలంలోని ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్యార్థులకు ఇంటర్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రిన్సిపల్ పి.సదానందం శనివారం సర్టిఫికేట్లను అందజేశారు. 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు రెగ్యూలర్ సబ్జెక్ట్‌లతోపాటు వృత్తి విద్యా కోర్సులను పాఠశాలలో అందిస్తున్నామని, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్, హెల్త్ కేర్ విభాగాలలో 10 మంది విద్యార్థులకు గోదావరిఖనిలోని ఓయాసిస్ కంప్యూటర్స్, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శిక్షణ ఇచ్చామని అన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సదానందం కో ఆర్డినేటర్ హిమాసాగర్ కార్యక్రమాన్ని సందర్శించి, విద్యార్థులకు పలు సూచనలు, ఇంటర్ షిప్ ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సదానందం, సీనియర్ పిజిటి జె.శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్స్, ఎపిఎ మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.



## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దు

**- ముత్తారం ఎంపిడిఓ సురేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని ముత్తారం ఎంపిడిఓ సురేష్ అన్నారు. శనివారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామం వద్ద ప్రధాన రహదారి ఇరువైపులా నాటిన మొక్కలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందిచే మొక్క సంరక్షణకు ట్రీ గార్డును ఏర్పాటు చేయించారు. అనంతరం ఉపాధి హామీలో భాగంగా నాటిన మొక్కలు చెట్లుగా పెరిగేంత వరకు అధికారులు తగిన జాగ్రతలు తీసుకోవాలని, చనిపోయిన మొక్క స్థానంలో మరొకటి నాటాలని, అదేవిధంగా మొక్కలకు పూర్తి స్థాయి ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులున్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శికి, పదోన్నతిపై వెళ్తున్న జడ్జికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కే.స్వరూప రాణి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమితులయ్యారు. అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి పదోన్నతిపై అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగా కరీంనగర్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భాలను పురస్కరించుకొని పెద్దపల్లి సబ్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శిగా నియమితులైన పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కే.స్వరూప రాణికి, పదోన్నతిపై వెళ్తున్న జడ్జి కె.రాణికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, పలువురు జడ్జీలు, న్యాయవాదులు మేకల మల్లేశం, బర్ల రమేష్‌బాబు, బొంకూరి సంతోష్ (బాబ్జీ), హనుమాన్ సింగ్, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, అశోక్, వాసు, రవీందర్ తదితరులున్నారు.

# మంథని వార్త



## మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మహిళల అభ్యున్నతికి వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లటానికి రా ష్ట్ర ప్రభుత్వం అని న్నివిధాలుగా మహిళలకు చేయూతనందిస్తుందని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఇందిరా మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం ద్వార అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయటమే ద్యేయంగా ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్యతో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కశిఒజ్జుల వీరేశం శనివారం మరణించగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం పరామర్శించారు. మృతదేహానికి సందర్శించి, నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఆయన వెంట కేశనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు హైదరాబాద్‌లోని హరిణి వనస్థలి జింకల పార్క్ వేదికగా నిర్వహించనున్న పద్మశాలి దసరా మేళా (పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం)కు సంబంధించిన పోస్టర్‌ను పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ ఏరియా శాఖ, పోపా సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి అడ్‌హాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య సమక్షంలో గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలీ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం నాయకులు గుండేటి రాజేష్, సిరిపురం నర్సయ్య, కానుగంటి నారాయణ, వేముల శ్రీనివాస్, గుండేటి ప్రభాకర్, దాసరి సాంబమూర్తి, తాటిపాముల రాజేష్, జెల్ల రాజేందర్, బైరి శ్రీనివాస్, చింతల రాజేందర్, దాసరి శ్రీనివాస్, మాటేటి మౌనిక, ములుకుంట్ల రజిత, వేముల రజిత, చిప్ప రజిత, బండారి రజిత, వడ్డెపల్లి దినేష్, ఆర్ఎస్ మూర్తి, మాటేటి సతీష్, బొద్దుల వేణు, తాటికొండ రవీందర్, వెంగల శైలజ, తౌటం శాంత, గుండా ఉమా తదితరులున్నారు.